# శ్రీశ్రీశ్రీ మహాకామేశ్వరి దేవత

## పూజా విధాన వ్రతకల్పము








శ్రీశ్రీశ్రీ మహాకామేశ్వరి దేవత కొలువు మండపము

# శ్రీశ్రీశ్రీ మహాకామేశ్వరీ దేవి

## పూజా విధాన వ్రతకల్పము



**శ్రీకామేశ్వరీ దేవి ప్రీత్యర్థం**

కూర్చి వెలువరించిన ఈ పుస్తకము

**ఆ జగన్మాత శ్రీచరణారవిందములకు**

**సమర్పితము**


**ఆకుండి నారాయణమూర్తి**

**ఆకుండి శకుంతల**


Sri Mahakameswari Devi Trust

ప్రథమ ముద్రణ : 2002 ద్వితీయ ముద్రణ : 2006
**తృతీయ ముద్రణ : 2018** ప్రతులు : 500

వెల : **అమూల్యము**

***Website : www.sanskrutionline.com***

ప్రాప్తిస్థానములు :

Contact below members for a
free hard copy of PUJA VIDHANA VRATA KALPAM:

Sri Akundi Narayana Murty
49-34-5 , Flat # 301 Geeta Mansion – II
Akkayapalem Main road, Opposite Andhra Bank
Visakhapatnam – 530016
Phone – 9948094043

Sri Akundi Ravishankar & Smt. Rama Deepthi
Vasant Kunj, New Delhi
Phone - 9650344064 / 7036025678

Smt. Jyothi Mutluru
HSR Layout, Bengaluru
Phone - 9900465313
Email: uyyalamahakameswaridevi@gmail.com

Smt.Padmaja, Vasavi Nagar
Kharkhana, Secunderabad
Phone - 9849800589, 9989924589

For Koluvu Mandapam Booking and to join
Sri Uyyala Kameswari Devi whatsapp group
contact Smt. Rama Deepthi @ 7036025678

Sri Maha Kameswari Seva Trust

# విషయసూచిక


1. తొలిపలుకు ......5
2. సర్వశక్తి సంకేతం ఈవ్రతం .....10
3. శ్రీ కామేశ్వరీ దేవి ఆలయ చరిత్ర .....13
4. శ్రీ కామేశ్వరీ దేవి కొలువు మండపము ....19
5. శ్రీ కామేశ్వరీ దేవి కొలువు (వ్రత) విధానము ...23
6. శ్రీ మహాకామేశ్వరి దేవి పూజ ...... 29
7. మంగళ హారతి .......109
8. మంత్రపుష్పం .......111
9. శ్రీ కామేశ్వరీ అష్టకము ......115
10. శ్రీ కామేశ్వరీ దేవి పాలకొలను పాట ....118
11. శ్రీ కామేశ్వరీ వ్రతకథ .......131
12. శ్రీ లలితా సహస్ర నామముల విశిష్ఠత ......146

**శ్రీ మహా కామేశ్వరీ సేవా ట్రస్ట్ ......154**


**శ్రీ కామేశ్వరీదేవి కొలువులు, మండపమునందే జరుపుకొనుట సంప్రదాయము.**

Sri Maha Kameswari Seva Trust

**చౌదంతివలస గ్రామం**

చౌదంతివలస గ్రామం N.H.-43 రోడ్డు మార్గమున విజయనగరం నుంచి సాలూరు / బొబ్బిలి వైపు 40 కి.మీ., బొబ్బిలి / సాలూరు నుంచి 19/16 కి.మీ. దూరమున గలదు. చౌదంతివలస గ్రామమునకు తారురోడ్డు గలదు. బస్‌స్టాప్ నుంచి 1.5 కి.మీ., దగ్గర రైల్వేస్టేషన్ డొంకినవలస 2.5 కి॥మీ॥.



**ఈ పూజా పుస్తక ప్రచురణకు**
**తమవంతు కృషి చేసిన భక్తులను**
**ఆ జగదీశ్వరి సదా అనుగ్రహించు గాక !**
కౌండిన్య గోత్రోద్భవ
చి॥ ముట్లూరు అమితాబ్ శర్మ
చి॥సౌ॥ ముట్లూరు లలిత పద్మ జ్యోతి

**ఈ పుస్తకము డి.టి.పి.ని ఉచితముగా చేసి ఇచ్చినందుకు**
**జగద్గురు కార్యనిర్వాహక వర్గ గౌరవ డైరక్టర్**
**శ్రీ పి. కృష్ణమోహన్ గారి సౌజన్యమునకు అనేక ధన్యవాదములు**

Sri Maha Kameswari Seva Trust

# తొలిపలుకు

**శ్రీ మాత్రే నమః**

**వాగర్థా వివసంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే ।**
**జగతః పితరౌ వందే పార్వతీ పరమేశ్వరౌ ॥**

'నిత్యః శబ్దార్థ సంబంధః' శబ్దార్థములకు నిత్య సంబంధమున్నది. ఎడతెగని సంబంధము అని అర్థము. పంచతన్మాత్రలలో శబ్ద తన్మాత్ర మహాశక్తివంతమైనది. ఈ శబ్దశక్తిచేతనాత్మకమగు ప్రాణికోటి యందు అనగా మనుష్య జీవరాశియందు 'పరా పశ్యన్తీ మధ్యమా వైఖరి' అను నాలుగు విధములగు వాగ్దేవతారూపముగ ఉన్నది. వైఖరీ వ్యక్త వర్ణ రూపముగా మనుష్యుల యందు, అవ్యక్త, వర్ణ రూపముగా పశు పక్ష్యాది జంతువుల యందు కానవచ్చుచున్నది. వైఖరీ శబ్ద శక్తి లేనిదే ఏ భాషకు భావ ప్రకటన కానేరదు. కనుకనే ఆ శక్తి భాషాస్వరూపిణి. భావము పదార్థమును వ్యక్తము చేయుచున్నది. పదార్థమే దృశ్యమాన జగత్తు. అదియే విశ్వము. దానినే బ్రహ్మాండమందురు. అటువంటి బ్రహ్మాండములు మనకు కనపడనివి అనేక కోట్లు కలవు. 'అనేక కోటి బ్రహ్మాండ జనని.' వీటి ఉనికిని, స్వభావమును తెలిపినవే వేదములు. వేదములు శబ్ద ప్రధానమైనవి, ప్రభు సమ్మితములు కనుకనే వేదములు స్వతః ప్రమాణములు, "శబ్దాత్మికా సువిమలర్గ్యజుషాంనిధానం" అని ఆశక్తిని స్తుతించిరి.

వేదములచేత ప్రతిపాదితమైన విషయము పరమాత్మ. అదియే "చిత్." వాగ్దేవతాచతుర్విధమువలె ఆత్మ చతుర్విధము కలదు. ఆ ఆత్మనే "పురుష" అని వేదము వర్ణించినది. అందు ఏకపాద్విభూతి దృశ్యమాన జగత్తు యందు ఏకాకారముగా ప్రాణికోటి యందు వ్యాపించి యున్నది. త్రిపాద్విభూతి బ్రహ్మాండ కక్ష్యకు ఆవల, మహాగాఢాంధకారము తరువాత స్వయం ప్రకాశముగా అలరారుచున్నది. అది అన్నింటినీ ప్రకాశింప జేయుచూ జ్ఞానరూపముగా అనంతమై, పరమాత్మగా వేదములచేత తెలియనగుచున్నది. "వేదాహమేతం పురుషం మహాంతం, ఆదిత్య వర్ణంతమ సఃపరస్తాత్" అని వేదము చెప్పుచున్నది. కనుకనే ఆ పరమాత్మ వేదవేదాన్త వేద్యుడు. ప్రతి బ్రహ్మాండము నందు ఆపరమాత్మ స్వయముగా, సృష్టికర్తగా బ్రహ్మయై, స్థితిరూపమున విష్ణువై, లయకారకు డగు రుద్రునిగా సాకారుడై సృష్టి కార్యమును సాగించుచున్నాడు. త్రిమూర్త్యాత్మకమగు పరమాత్మమాయా శబలితచైతన్యము. సృష్టికార్యము మాయా సహాయ ముతో జరుగుచున్నది.వేదప్రతిపాద్య విషయమునకు వేదమునకు ఎడతెగని బంధము కలదు. కనకనే వాయు సంహిత ఇలా చెప్పుచున్నది. 'శబ్ద స్వరూప మఖిలంధత్తే శర్వస్య వల్లభా, అర్థ స్వరూప మఖిలంధత్తేముగ్ధేందు శేఖరః' అని. అదియే పార్వతీ పరమేశ్వర తత్వము. ఆ పార్వతీ పరమేశ్వరులే కామ–కామేశ్వరీలు.

కామేశ్వరీ కొలువు అనగా, పరాశక్తి కొలువే. కామేశ్వరీ కొలువు కొందరి వంశములకు నియతముగా యున్నది. ఈ కామేశ్వరి వాక్కును ప్రసాదించినదై ఆకుండి వారిచే కొనిరాబడి, చౌదంతివలసలో స్థిరమై యున్నది. చౌదంతివలసకు నాకు పూర్వము కొంచెము అనుబంధ

Sri Mahakameswari Seva Trust

మున్నది. చౌదంతివలస గ్రామంలో అప్పటికి కొన్ని సంవత్సరముల నుండి రామాలయము ప్రతిష్ఠ చేయాలని ప్రయత్నం. డబ్బు చేతపుచ్చు కున్నా విఫలం. ఆ ధనం స్వార్థపరుడైన అన్యునకు సుఫలం. ఇలా జరుగుచుండగా రేపు ప్రతిష్ఠ అనగా బొబ్బిలి నుండి కబురంపినారు, రేపు ప్రతిష్ఠా సంకల్పమని. గ్రామస్థుల చేతిలో ఒక చిల్లి గవ్వలేదు. గ్రామమా, పాటవ జనం. ప్రతిష్ఠా కార్యక్రమము అసామాన్యమైనది. ఆ గ్రామమున ఎలా చేయాలి, ఏమి ఆలోచన లేదు. ఆ కుగ్రామంలో కొలువైయున్న కామేశ్వరి అన్నింటికి ప్రణాళిక తయారు చేసికొన్నది. నిష్టల సూర్యనారాయణమూర్తి, సూర్యకాంతం దంపతులు ముఖ్య సహకారము అందించినారు. సూర్యకాంతం ఆకుండి వారి ఆడపడుచు అగుట వలన ఐదు రోజుల ప్రతిష్ఠా కార్యక్రమం పైసా లేకుండా గ్రామస్థుల ప్రోత్సాహముతో పవిత్రంగా, ప్రశాంతంగా సాగింది. చివర అన్నదానం చేయాలి. "అన్నహీనం దహేద్రాష్ట్రం." ఆకుండి వారిచే మొదటగా తీసుకురాబడి ఏతమ్మయ్య శాస్త్రి గారింటిలో ఉంచబడినదో యిప్పటి రాయుడమ్మగారి యిల్లుగా చెలామణి ఆగుచున్న ఆ యింటిలో రాత్రి 11 గంటలకు నేను అక్కడ వుండగా నిష్టలమూర్తి దంపతులను వెంటపెట్టుకొని గ్రామస్థులు నా వద్దకు వచ్చి, ఒక దోసెడు బియ్యం మీరు వెయ్యండి అని అడిగినారు. దాని ప్రభావంతో శేరు బియ్యం లేని పరిస్థితిలో తెల్లవారేటప్పటికి వేలకొలది గ్రామ సమారాధన అయినది. అది కలగా, కథగా మిగిలినదేగాని, అప్పటి సన్నివేశమును మరువలేము. ఆ శక్తి కామేశ్వరిదే. ఆమె ప్రణాళికలోనిది. ఆ విధముగా ప్రచోదకులైన సూర్యకాంతం మూర్తి దంపతులే నిలబడి ఈ మహా మంటప నిర్మాణమునకు దోహదము చేసినారు.

Sri Mata Kameswari Seva Trust

ఆకుండి నారాయణ మూర్తి, శకుంతల దంపతులు వారి కుటుంబము ధనము వెచ్చించి, కామేశ్వరీ మాతకు శాశ్వత పటిష్ఠ పూజాగృహమును నిర్మించినారు. పైన చెప్పిన ఆ కొద్దిపాటి అనుబంధము నేను చెప్పకపోతే తల్లిపట్ల కృతఘ్నుడ నగుదును. అందుకు ఈ విషయము తెలిపినాను. అక్కడ శక్తి, సామాన్యమైనది కాదు.

పూజా విధానమును తిలకించినాను. దానికి శంకరుల వారి కామేశ్వరీ మంత్రాక్షర మాలికా శ్లోకములు అనుసంధానము చేయుట కూడా సాంప్రదాయము కలదు. మొదటి శ్లోకం :

శ్లో ॥ ఏణాంకానస భానుండల లసచ్ఛ్రీచక్రమధ్యస్థితాం
బాలార్కద్యుతి భాసురాం కరతలైః పాశాంకుశౌభిభ్రతీం ।
చాపం బాణమపి ప్రసన్నవదనాం కౌస్తుంభ వర్ణాంశుకామ్
త్వాం త్వాం చంద్రకళావతం స మకుటా చారుస్మితాం భావయే ॥

ఆ శ్లోకములు, ఉపచారమంత్రార్థమును, మూలమంత్రార్థమును, పరదేవతా తత్త్వమును కూడా తెలుపుచున్నవి. కామేశ్వరీ చరిత్ర, సంప్రదాయము గోత్రములు తెలియని ఈ రోజులలో గోత్ర ప్రవరలతో వంశమును ఆరామ ద్రావిడ వ్యవస్థ తెలుపుట ఎంతయినా మంచిది.

ఈ గ్రంథము చౌదంతివలస గ్రామము వారికి చరిత్రాధార ముగను, పరదేవతా మంత్రోపాసకులకు కామేశ్వరీ తత్త్వమును తెలిసి కొనుటకును, కామేశ్వరీ కొలువు సంప్రదాయము కలవారికి శుభ కార్యము లందు కామేశ్వరీ పూజావిధానమును నడుపుకొనుటకు

ప్రతివారు లలితా సహస్రనామస్తోత్రము చేయుదురు కనుక ఆ విధముగను, ఆరామద్రావిడ వంశజులకు, గోత్ర ప్రవరలు ముఖ్యముగా తెలియుటకును, యిలా అనేక విధములుగా అనేక మందికి బహుళార్థ సాధముగా ఉపయోగపడును. ఇది చాలా మంచి పని. ఈ గ్రంథము ఉపయోగించు పాఠకులకు ఆకుండి నారాయణమూర్తిగారి కుటుంబమునకును, ప్రేరకులగు వారికిని పరదేవత యగు కామేశ్వరి సమస్తమైన కోరికలను ఒసగుగాక.

మంగళం మహత్ ।

లోకాస్సమస్తాసుఖినోభవంతు । సర్వేజనాస్సుఖినోభవంతు ।

ఓం తత్సత్ ।

సనాతన గురుకులాశ్రమ శ్రీ విద్యాపీఠం
పూల్‌బాగ్ రోడ్డు, విజయనగరం.
తేది : 8-8-2002

ఇట్లు
**యనమంద్ర వేణుగోపాల శాస్త్రి**
(శ్రియానందనాథ)

Sri Maha Kameswari Seva Trust

ఈ పుస్తకములోగల కొన్ని అంశములు,శ్లోకములు వివిధ గ్రంథములు, ఋషిపీఠమాది మాస పత్రికలలో నుండి గ్రహించబడినది.

# సర్వశక్తి సంకేతం ఈ వ్రతం



ఉపాస్యదేవతలను మొదలుకొని కులదేవతల వరకు గొప్ప దేవతా వ్యవస్థ మన సంస్కృతిలో భాగం. ఎవరి ఆచార సంప్రదాయాల కనుగుణంగా వారు తమ పరంపరాగత కులదేవతలను విధ్యుక్త నియమాలతో ఆరాధించాలి. కులదేవతల అనుగ్రహం చేత అభీష్టైశ్వ ర్యాలు లభించడమే కాక, అరిష్టాలు తొలుగుతాయి. కులదేవతల్ని నిర్లక్ష్యపరిస్తే ఆ దోషం చేత వేదనలు కలుగుతాయి.

అఖిండాలేశ్వరి పరాశక్తి దుర్గాది మహాదేవీ రూపాలలోనే కాక, ఇంకా అనేకానేక అంశ, కళ, కళాంశాంశ రూపాలతో ఆరాధితురాలు. అలాగే కులదేవతలుగా ఆరాధింపబడేవి కూడా ఆ దేవియొక్క అంశ శక్తులే. ఈ విషయం దేవీ భాగవతం చెబుతోంది.

అనేక విప్ర కుటుంబాలలో బహువిధ రూపాలుగా కామేశ్వరీ కులదేవతారాధన ప్రసిద్ధి. భక్తుల అభీష్ట కామనలను నెరవేర్చే ఈ తల్లి వ్రతకల్పాన్ని ఇంతటి శ్రద్ధాశక్తులతో, భక్తి ప్రపత్తులతో శ్రీ ఆకుండివారు వెలువరించడం ఆనందదాయకం.

పరాశక్తి తత్త్వంపై అవగాహన కలిగిన శ్రీ నారాయణమూర్తి దంపతులు ఎంతో శ్రమకోర్చి ఈ గ్రంథాన్ని రూపొందించారు. ఈ రూపకల్పనయే ఒక గొప్ప వ్రతపాలన. శ్రీకామేశ్వరీ దేవత సంపూర్ణ అనుగ్రహమే వీరికి లభించే సత్ఫలం.

Sri Maha Kameswari Seva Trust

వ్రతకథలు, నోముల కథలు, మనకు అసంఖ్యాకంగా ఉన్నాయి. ప్రధానమైన కల్పంలో ఈ కథల్ని సమకూర్చడం సంప్రదాయం. ఈ కథలు జరిగాయా లేవా అన్న తర్క మీమాంసలు అనవసరం. ఈ కథలలో మనకు తెలియని యజ్ఞసంకేతాలు, మంత్ర యంత్ర సంకేతాలు, యోగశాస్త్ర ప్రతీకలు ఉంటాయి. వీటి పఠన శ్రవణాదుల వలన ఆ యజ్ఞఫలాలను అతి సామాన్యులకు సైతం అందజేయాలని ఆ కల్పకర్తలైన ఋషుల సంకల్పం.

ప్రస్తుత కామేశ్వరీ వ్రత కథ కూడా అటువంటి సంకేతాలతో, ప్రతీకలతో కూడినదే. బహుయజ్ఞ విశేషాలతో దీనిని అన్వయించడం కష్టసాధ్యమే. అయినా కొంతమేరకు సంప్రదాయ భావనా పరిజ్ఞానంతో పరిశీలిస్తే కొంత అవగాహన కలగవచ్చు. బ్రహ్మాండ పురాణంలోని లలితా కామేశ్వరీ భావనలోని కొన్ని ఛాయలు ఈ కథలో కనిపిస్తాయి.

శివుడు శూలంతో బావిని తవ్వడం, దాహంతో నున్న పార్వతి పది దోసిళ్ళు త్రాగడం, పదిగర్భాలు కలగడం, ఆ తల్లి అవయవాల నుండి బహుమూర్తులు ఆవిర్భవించడం, అందులో ఇద్దరు పురుష మూర్తులు కావడం – కథలోని ప్రధానాంశాలు.

జ్ఞానస్వరూపుడైన శివుడు తన గురుశక్తితో ఆవిష్కరించిన జ్ఞానానంద చిచ్ఛక్తియే లోతైన కొలను. అదే పాలకొలను. ఆ స్వామి శక్తికే అది అర్పితం. అలా శివశక్త్యర్పితమైన జ్ఞానం వలన సంతసించిన ఆ తల్లి (బిందు తర్పణ సంతుష్టా...) మనలను అనుగ్రహించడానికై తన విభూతులను వివిధ దేవతాకృతులుగా వెలువరించడమే కాక, అవన్నీ తన స్వరూపాలేననే ఏకజ్ఞానాన్ని కలిగించింది. స్త్రీ శక్తులు ఏడుగురు – సోదరులు (పురుష శక్తులు) ఇద్దరు.

వీటిని యోగపరంగా భావిస్తే – సుషుమ్నలోని మూలాధారాది

సహస్రారాంతం సప్త చక్రాలు, ఇడా పింగళ నాడీ స్వరూపాలు స్పష్టమౌతాయి. సహస్రారాంతరమున అమృతరసప్రవాహమే పాలకొలను. ఇది యోగసంకేతమైతే – సోమరస పానము, సప్తార్చి (అగ్నిజ్వాలలు ఏడు)జ్ఞానము, సూర్యాగ్నుల తత్త్వము యజ్ఞపరంగా సంకేతాలు. పది శృంగారరంగాలు యంత్రంలోని ఆవరణ చక్రాలు. సప్తధాతువులకీ, ప్రాణశక్తులకీ కూడా ఇవి సంకేతాలు.

ఉపాస్యదేవత అన్నిక్షేత్రాల దేవతలనీ రప్పించి క్రీడించడమే కాక, త్రిశక్తులను సాధించినట్లుగా ఉన్న కథాభాగాన్ని పరిశీలిస్తే – ఆరాధ్యయైన కామేశ్వరీ దేవతను సామాన్యగా తలచరాదనీ, ఆ తల్లి సర్వదేవతాత్మిక, సర్వశక్తిమయి అనే సత్యాన్ని భావించి ఆరాధించాలనే ఉపదేశం స్పష్టమౌతుంది.

యజ్ఞాలలో దేవతా ప్రీతికి సామగానాన్ని చేసినట్లుగానే, నోములలో, వ్రతాలలో పాటలు ప్రధానం. ఆ పాటరూపంలో 'సామగాన ప్రియ'కు కొలనుపాట రచింపబడింది.

'కులేశ్వరి', 'కులయోగిని', 'కులాంతస్థా' – అయిన తల్లిని 'శ్రియం వాసయమే కులే ....' అని ప్రార్థించే వైదిక విజ్ఞానమే ఈ కులదేవ తారాధనలో గోచరిస్తోంది.

ఎవరి కులదేవతను వారు శ్రద్ధా భక్తులతో ఆరాధించుకొనే సంప్రదాయాన్ని మరింత పదిల పరచవలసిన బాధ్యతను నిర్వహించిన ఈ దంపతులకు అభినందన పూర్వక నమశ్శతాలు. ఈ దివ్య గ్రంథంలో నాకు ఈ విధంగా చోటు కల్పించినందుకు ధన్యవాదాలు.

హైదరాబాద్ బుధజన విధేయుడు

10-04-2006 **సామవేదం షణ్ముఖ శర్మ**

Sri Mata Kameswari Seva Trust

# శ్రీ కామేశ్వరీ దేవి ఆలయ చరిత్ర

ఆకుండి వంశీయులు, చౌదంతివలసలో స్థిరపడిన కొంతకాలము తరువాత తమ కులదేవతయైన శ్రీ కామేశ్వరీదేవి పీఠం తీసుకొని వచ్చినట్లు తెలియుచున్నది. రెండవతరం వారి పిల్లలలో నొకరికి చాలాకాలంవరకూ మాటలు రానట్లు, ఆ పిల్ల తండ్రికి (బహుశః సీతన్న కావచ్చు) కలలో శ్రీ కామేశ్వరీదేవి ఊయల లూగుచున్నట్లు దర్శనమిచ్చి, కుల దేవతయైన తనను వారు మరచిరనియు, తననారాధించి నచో పిల్లకు మాటలు వచ్చునని చెప్పినట్లుగా నొకగాథ ప్రతీతియై యున్నది. అంతట వారు తమ స్వస్థలమైన కేశనకుర్రు గ్రామములో వెలసియున్న శ్రీ కామేశ్వరీదేవి పీఠమును విధివిధానముగా చౌదంతివలస తీసుకొనివచ్చి, సీతన్న గారింట (కీ॥శే॥ నరసింగరావు పూర్వీకులు) స్థాపించిరి. సుమారు క్రీ.శ. 1700 సం॥ నుండి తరతరాలుగా ఆ పీఠం వారి పూజలందుకొనేది.

సీతన్నగారి కుమారులైన నరసింహులుగారు దేవి ఉపాసకులు. శ్రీ బాలా త్రిపుర సుందరిని అనునిత్యం అర్చించేవారు. వారి కుమారుడైన సత్యనారాయణ కూడా తమ యింటగల శ్రీ కామేశ్వరీదేవి పీఠంను పూజించిరి. తదనంతరము ఆ బాటనే వారి కోడలు రాయుడమ్మ గారు అనుసరించిరి.

Sri Maha Kameswari Seva Trust

శ్రీ దేవిపీఠం తీసుకొని వచ్చిన తరువాత, ఆ అన్నదమ్ములు ఇప్పుడు గుడి ఉన్నప్రాంతములో రెండు కట్టె స్తంభాలను నిలిపి, కట్టె చెక్కపై దేవతా విగ్రహములు చెక్కించి, ఊయల నేర్పరచిరి. (ప్రస్తుతము గుడి ఉన్న చెరువు గడ్డపై పంట పొలములోనే ఊయల నేర్పరచుటకు ప్రతీతియైం యున్న గాథ ప్రమాణికముగా తీసుకొనబడదు కనుక యిందులో వివరించలేదు.)

శ్రీ కామేశ్వరీ దేవత కొలువు చేసుకొనేటప్పుడు చెరువు గట్టున గల ఉయ్యాల కంబాలవద్దకు ఆ దేవత పీఠంను తీసుకొని వచ్చి పూజా కార్య క్రమానంతరము కొలువు జరుపుచోటకు విధివిధానంగా తీసుకొని వచ్చి, కొలువు పూర్తికాగానే తిరిగి యధాస్థానములో ఉంచేవారు.

ఆరుబయట ఏర్పాటు చేయబడిన ఉయ్యాల కంబాల శీతోష్ణస్థితి గతులకు గురియగుచుకాలక్రమంలో బీటలు వారి శిధిలమయ్యేడిది. మరలా క్రొత్తగా ఉయ్యాల కంబాల నేర్పరుచుట వాతావరణ ప్రభావమున శిధిలమగుట మరల పునః నిర్మాణం జరిగెడిది.

ఈ స్థితికి స్పందించిన కీ॥శే॥ ఆకుండి సీతారామస్వామి గారు కాశీలోని తమ పదవీ విరమణానంతరము, చౌదంతివలసలో స్థిరపడిన తరువాత 1936-40 మధ్య కాలంలో ఇప్పటి గుడి కట్టించిరి. ఉయ్యాల జంపాల నేర్పరచి, ఇత్తడిరేకుపై దేవతా చిత్తరువులను విజయనగరంలో శిల్పిచే చెక్కించిరి.

Sri MahaKameswari Seva Trust

చతుర్భుజములతో హంసవాహనారూఢియై యున్నట్లు శ్రీకామేశ్వరీ దేవిని మధ్యస్థముగానూ ఇరుప్రక్కలా ఆరుగురు ఆక్కలు, ఆ దేవతకు చామరము, వింజామరములు, వీచుచున్నట్లును, యిత్తడి రేకుపై చిత్రములు చెక్కించి, దానిని ఊయలలోని కర్ర చెక్కకు తాపడము చేయించి, ప్రతిష్ఠించిరి. అప్పటి వరకూ కీ॥శే॥ నరసింహరావు గారి యింట నున్న శ్రీ కామేశ్వరీ పీఠమును గుడిలోని దేవి సన్నిధికి తరలించి ఊయలకు మలచిరి.

రెండవతరమువారైన పెదనారప్పగారి కాలంనుంచి నారికేళ యంత్రము, శ్రీచక్రము, దేవతామూర్తులు ఇప్పటి కీ॥శే॥ పేరిశాస్త్రి గారింట ఉండేవి. వాటిని పూజామండపములో ఉంచి నిత్యపూజలలో ఆర్చించేవారు. వాటిని కూర్మన, పేరన్న, చిననారప్ప, పేరిశాస్త్రి, తర తరాలుగా పూజిస్తూ వచ్చిరి. వాటిని శ్రీ కామేశ్వరీదేవత కొలువులో పూజించేవారు. ప్రస్తుతము ఎర్రచందన కర్రపై చెక్కబడిన సర్పాకృతి తప్ప ఆ కాలం నాటి మరియే విగ్రహాలు లేవు.

శ్రీకామేశ్వరిదేవి గుడి నిత్యపూజలు జరుపు ఆలయం కాదు. కుల దేవతను కొలుచుకొనేటప్పుడు, శ్రీదేవిని గుడి వద్ద అర్చించి, విధివిధానముగా ఆహ్వానముచేసి కొలువు మండపమున ప్రతిష్ఠించి ఆకుండివారు దంపతీ సహితముగా అర్చించెదరు.

1982 సంవత్సరములో శ్రీ ఆకుండి నరసింహమూర్తి (సింహడు) అధ్వర్యములో కొందరు దాతల విరాళ సహకారముతో గుడి ముందు చావడి కట్టించి (ఓపెన్ హాల్) నూయి త్రవ్వించి, గుడి ప్రాంగణం అభివృద్ధి పరచ బడినది.

Sri Maha Kameswari Seva Trust

1988 సంవత్సరములో దొంగలు గుడితాళాలు పగులకొట్టి యిత్తడి వస్తువులు దోచుకొని గుడిశిఖరమును పగులకొట్టి అపవిత్రము చేయగా, కీ॥శే॥ ఆకుండి విశ్వనాథం గారి ఆధ్వర్యములో కీ॥శే॥ ఆకుండి నరసింగరావు రాయుడమ్మ దంపతులచే 25-11-1988 తేదిని గుడికి సంప్రోక్షణ గావించబడి, మరలా త్రిశూలముతో కూడిన కలశము గుడిపై ప్రతిష్ఠ గావించబడినది.

1989 సం॥లో శ్రీ నిష్టల వెంకట సూర్యనారాయణమూర్తి, వారి బంధువు, కొల్లూరి సింహాచలంగార్లు, చావడికి (ఓపెన్ హాల్) గోడలు ఎత్తించి గదిగా మలచి, కొద్దిపాటి శ్రీ దేవి హుండి సొమ్ముతో గ్రిల్లు, ఇనుప గేటు ఏర్పాటు చేసి గుడికి భద్రత కల్పించినారు.

తే 30-9-2001 దీని శ్రీ వెంకటేశ్వర రాజుగారు గుడిముందు భాగం గచ్చు చేయించి మెట్లనేర్పరచి మార్గము సుగమము చేసిరి.

శ్రీ కామేశ్వరీ దేవి గుడి ముందు 2013 వ సంవత్సరములో (రెండు దశాబ్దములుగా బ్యాంకులో వృద్ధి కావించబడిన అమ్మవారి కానుకల పైకముతో) చక్కని స్వాగత ద్వారము నిర్మించబడినది.

అదే సమయమున శ్రీ ఆకుండి నారాయణ మూర్తిగారు గుడికి తూర్పుగా తనకు గల చిన్న వరిమడిని శ్రీమాత గుడికి కైంకర్యము చేసి పెద్ద స్వాగత ద్వారమును, దానిపై శివ పార్వతులను, గణపతి, షణ్ముఖుల విగ్రహము లను (శివ పరివారమును) ఏర్పాటు చేయించిరి. ఈ దైవ కార్యము నందు తనతో పాటు తన కుమారుడు చి॥ రవి శంకర్, కుమార్తె చి॥ల॥సౌ॥ జ్యోతి, శ్రీ ఆకుండి సూర్యనారాయణ మూర్తి, అతని

Sri Mahakameswari Seva Trust

కుమారుడు కామేశ్వర రావు సంతోషముతో పాలు పంచుకొనిరి. ఈ విధముగా ఎందరో భక్తులు తమంత తాముగా ముందుకు వచ్చి ఆలయమును, ఆలయ ప్రాంగణమును అభివృద్ధి చేయుచు సంతసించుచున్నారు.

గుడి నుంచి ఈ రెండు స్వాగత ద్వారములను అనుసంధానిస్తూ పంచాయతీ వారు కొంతమేర వేయించిన మట్టిరోడ్డు వరకు కాలిబాట కూడా వేయబడినది. అయితే ఆ రోడ్డు తరువాత వచ్చిన తుఫానుకు శిథిలమై నేటివరకు పునరుద్ధరింపబడలేదు.

భక్తులు చెఱువు గట్టుపై నుండి గుడికి నడిచి వచ్చుచున్నారు. దూరప్రాంతాల నుండి వాహనములపై వచ్చు భక్తులకు కూడ ఇదే మార్గము అనుకూలము (జనవరి నుండి జూలై వరకు).

ఆకుండి వారికే గాక ఆరామ ద్రావిడశాఖలో మరికొందరి గోత్రీకులకు, యితర బ్రాహ్మణ శాఖల వారికి శ్రీ కామేశ్వరీ దేవి కులదేవతయై వారిచే ఆరాధింపబడుచున్నది.

ఆబ్రాహ్మణ కుటుంబములు బంధువులతో వచ్చి ఊరిలోగల **శ్రీ మహా కామేశ్వరీ కొలువు మండపము** నందు శ్రీమాత కొలువులు జరుపుకుంటూ యున్నారు.

Sri Mahakameswari Seva Trust

**విజ్ఞప్తి**

ఈ పుస్తకములో తప్పులున్నయెడల, లిఖితపూర్వకముగా రెండవ పేజీలో గల బెంగుళూరు చిరునామాకు తమ చిరునామా ఫోను వివరములతో తెలుప వలసినది .

## కదంబ వృక్షాలు - విశిష్టత

శ్రీ లలితాంబిక కదంబ వనవాసిని. కదంబ వృక్షాలు అమ్మవారికి అత్యంత ప్రీతి. ఏ రూపం దాల్చినా, అమ్మవారి నివాసము కదంబ వన సమూహముల మధ్యలోనే.

వికసించిన కదంబ కుసుమములు చక్కని సువాసనలను వెదజల్లును. పూజలకు వినియోగపడును. కదంబ వృక్షముల క్రింద కూర్చొని చేసే జప, తపములు విశేష ఫలితాల నిచ్చును. మేఘాలలోని నీటిని ఆకర్షించే గుణం కదంబ వృక్షములకు గలదు. అందువలన కదంబం ఉన్నచోట వర్షాలు కురుస్తాయి. కదంబ వృక్షాలు దేవాలయ ప్రాంగణములలో నాటి పెంచి పోషిస్తే అమ్మవారు ప్రీతి చెందుతుంది. ప్రీతి చెందిన మాత అనుగ్రహిస్తుంది.

వేపచెట్టు అమ్మవారి స్వరూపము.వేప దారుతో మాత్రమే శ్రీ బలభద్ర, సుభద్ర,శ్రీ జగన్నాధ విగ్రహములు, వారి రథములు తయారు చేస్తారు. వేప బహుళ ప్రయోజనకారి. ఔషధాలు, క్రిమి సంహారం యిత్యాది.

విశ్వశ్రేయస్సు కోరి ప్రతి ఒక్కరు కదంబ, వేప వృక్షాలను ఖాళీ స్థలాలలో - చెఱువు, నది గట్లు, బాటలకు ఇరుప్రక్కల, ఎక్కడైనా నాటవచ్చు. చల్లని నీడ నిస్తాయి. పర్యావరణమునకు అనుకూలము. భూతాపం పెరుగుచున్న నేటి కాలంలో కదంబ వేప వృక్షాలను పెంచి సంరక్షించుట తక్షణా వశ్యకము. **"వృక్షో రక్షతి రక్షితః". ఇది విశ్వవ్యాప్తము చేయుటకు భారతీయులు ఏ దేశంలో ఉన్నా అచ్చటి దేవాలయ ప్రాంగణాలలో పెంచుటకు కృషి చేయాలి.**

**అమేధ్యేషు చ యే వృక్షాః ఉప్తాః పుష్ప ఫలోపగాః**
**తేషామపి న దుష్యంతి పుష్పాణి చ ఫలాని చ ॥**

అపవిత్రమైన చోట్లలో చెట్లు ఉన్నప్పటికీ, వాటికి పుష్పించిన పువ్వులు, వాటికి కాసిన కాయలు, పండ్లు అపవిత్రములుకావు.

# శ్రీ కామేశ్వరీ దేవి కొలువు మండపము

**ఎ**వరి ఇష్టదేవతలు వారికి ఉన్నప్పటికీ తమ **కులేశ్వరి**ని విస్మరింపరాదు. 'ధర్మో రక్షతి రక్షితః'' అన్నట్లు అనువంశిక సంప్రదాయములను ఆచరణాత్మకముగా పాటించుట వలన సంతుష్టి చెందిన ఆ చల్లనితల్లి వారి అరిష్టములను తొలగించి శుభముల నొసగును. శ్రద్ధాళువులైన భక్తులు ఈ విషయమును గ్రహించెదరు గాక!

శ్రీ కామేశ్వరీదేవి కొలువు ఒక యజ్ఞము వంటిది. చౌదంతి వలసలో శ్రీ కామేశ్వరీ దేవి కులదేవతగా గల ఆకుండి వంశీయులు శ్రీ కామేశ్వరీ దేవిని గుడివద్ద అర్చించి తమ గృహమునకు విచ్చేయమని ఆహ్వానించి స్వగృహములో విధివిధానముగా కొలువు జరుపుకునేవారు. కాలక్రమములో ఆకుండి కుటుంబములు ఉద్యోగరీత్యా గ్రామాంతరము తరలిపోవుటచే, కులదేవతను కొలుచుకొను సదుపాయము లేక భక్తులు అనేక ఇబ్బందులు పడుచుండెడివారు.

శ్రీ కామేశ్వరీ దేవి వెలసియున్న గ్రామములో ఆనువంశికముగా సంక్రమింపబడి ఆకుండి వారిచే తరతరాలుగా ఆచరింపబడుతున్న ఈ పవిత్ర ఆచార సంప్రదాయమును తిరిగి పునరుద్ధరింపబడాలనే సంకల్పముతో, ముఖ్యముగా భావి తరాలకు కుల దేవతను కొలుచుకొనే సత్సంప్రదాయమును అందించాలనే తపనతో

శ్రీ ఆకుండి నారాయణ మూర్తి గారు పెద్దల సమ్మతి బడసి

## శ్రీశ్రీశ్రీ మహా కామేశ్వరీ దేవి కొలువు మండపమును

ఈశ్వరార్పణముగా 2000 సంవత్సరమున నిర్మించిరి.

ఆధునిక సదుపాయములతో నిష్కామ కర్మగా నిర్మించబడిన ఈ మండపములో ఆకుండి వంశస్థులే కాకుండా శ్రీ కామేశ్వరీ దేవిని కులదేవతగా ఆరాధించే వివిధ బ్రాహ్మణ శాఖల వారందరును ఆ మాతను కొలుచుకొనవచ్చును.

ఇక మండప స్థల విశేషమేమన, చౌదంతివలస గ్రామములో ఆకుండి వారి పూర్వీకులచే ఏ ఇంటి పూజా మందిరములో శ్రీ కామేశ్వరీ పీఠమును నెలకొల్పబడి వందల సంవత్సరములు పూజింపబడినదో ఆ స్థలములోనే నేటి పూజా మండపము నిర్మింపబడుట శ్రీ కామేశ్వరీ దేవతా అనుగ్రహమే కదా! (నాటి దేవతా విగ్రహములు చిన్నవి కొన్ని వాటి పెట్టెతో సహా నేటికినీ పూజామండప మందు కలవు.)

నిష్కామకర్మగా జరుగుచున్న ఈ కొలువు మండప నిర్మాణ యజ్ఞములో తామూ ఒక సమిధ వేసి పాలు పంచుకోదలచిన భక్తులు తమంత తాముగా ముందుకు వచ్చి నాటినుండి నేటికినీ తమ తమ సహాయ సహకారములను అందించు చున్నారు.

ఈ విధముగా పూజలకు కావలసిన పాత్రసామగ్రిని కీ.శే. ఆకుండి నరసింహంగారు సమకూర్చగా, వంటలకు వడ్డనలకు వలయు పాత్ర సామగ్రిని ఆకుండి కృష్ణమూర్తిగారు సమర్పించుకున్నారు. పార్వతీపురం వాస్తవ్యులైన ఓలేటి శ్రీనివాసభాను గారి సోదర సోదరీ బృందము 2006 లో బోర్‌వెల్ వేయించగా,

Sri Maha Kameswari Seva Trust

చి.ఆకుండి వేంకట కామేశ్వరరావు( నారాయణమూర్తి కుమారుడు) దానికి మోటారు పంపు, విద్యుత్తు సదుపాయములు మంటపముతో సహా కల్పించిరి. పైపుల అనుసంధానము , కొళాయిల అమరిక చెళ్ళపిళ్ళ ప్రభాకరరావు ( సాలురు) కల్పించిరి. అదే విధముగ కొంత మంది భక్తులు సమర్పించిన నగదుతో స్నానాల గది, శౌచాలయము నిర్మాణము జరిగినది. రెండవ స్నానాలగది, శౌచాలయము 2008 వ సంవత్సరములో కీ.శే. ఆకుండి నరసింగరావు గారి కుమారులు నిర్మింప జేసిరి.

ఈ మండపమును ఆనుకొని తూర్పు దిశగా ఆకుండి పేరిశాస్త్రి గారి ఇల్లు శిధిలము అయిపోగా వారి కుమారులు ఆ ఇంటి స్థలమును 2012 సంవత్సరములో కొలువు మండపమునకు కైంకర్యము చేసిరి. చి.సౌ.జ్యోతి, ఆ ఇంటి శిధిలములను తొలగించి సగము పూడుకుపోయిన వందల సంవత్సరముల నాటి నూతిని (కూపము) పూడ్పించి స్థలమును చదును చేయించిరి. ఆ స్థలములో ఆకుండి నారాయణ మూర్తిగారి కుమారులు కుమార్తె 2015 - 2016 సంవత్సరములలో మంచినీటి నూతిని త్రవ్వించి చుట్టూ ప్రహరీగోడ కట్టించి కొలువు మండపముతో అనుసంధానించి ఆ ప్రాంగణమును విస్తరింపజేసిరి.

ఇంకను కొంతమంది భక్తులు పాత్రలు, ప్లాస్టిక్ కుర్చీలు, గేస్ పొయ్యి మొదలైన వస్తువులు అమ్మవారి కొలువు కార్యక్రమము లందు ఉపయోగార్థము సమర్పణ చేసుకొన్నారు. ఇక భక్తుల నగదు సమర్పణమును మండప నిర్వహణ, సదుపాయములు మెరుగు పరుచుటకు, ధార్మిక సేవా కార్యములకు వినియోగించబడును.

Sri Mahakameswari Seva Trust

గతంలో భక్తులు అమ్మవారికి సమర్పించుకున్న చిన్న బంగారు, వెండి కానుకలను విక్రయించిన సొమ్ముతో సమాన విలువగల అమ్మవారి వెండి ముఖకమలమును తీసుకొని 2018 సం॥ లో సమర్పింపబడినది.

అదే సంవత్సరమున ఆకుండి కృష్ణమూర్తిగారు అమ్మవారికి వెండి పాదములను తయారుచేయించి సద్భక్తితో అమ్మవారికి సమర్పించిరి. కులదైవము కొలువులలో వీటిని పూజలో ఉంచి పూజ ముగిసిన తరువాత భద్రపరుచబడును.

ఇందరి భక్తుల సేవా ఫలమే **శ్రీమహాకామేశ్వరీ కొలువు మండపము**. అది కులదేవతను కొలుచు కొనుటకు అంకితము.

ఈమండప నిర్మాణ యజ్ఞములో ప్రారంభించిన నాటినుండి జరుగుచున్న నిర్మాణములను పర్యవేక్షిస్తూ దానికి పరిరక్షకులుగా ఉంటూ, అమ్మవారికొలువు నిర్వహించుకొనుటకు వచ్చుభక్తులకు బహు విధములుగా సహాయపడుచూ అతిథి అభ్యాగతులకు ఆతిద్యమిచ్చి ఆదరించుచూ అమ్మవారి సేవ చేయుచున్నారు స్థానికులైన నిష్ఠల వేంకట సూర్యనారాయణమూర్తి – సూర్యకాంతం దంపతులు.వీరిని కొలువు చేసుకొన దలచినవారు సంప్రదించిన యెడల పురోహితుని ఇంకను కేటరింగ్ వారి యొక్క ఫోన్ నం. తెలిపెదరు.

మండప నిర్మాణము పూర్తి అయిన నాటినుండి నేటివరకు అనేక విప్రకుటుంబాలు శ్రీమహాకామేశ్వరీ కొలువు మండపములో కులదేవతను కొలుచుకుంటూ ఆ చల్లని మాత అనుగ్రహమును బడయుచున్నారు. యజ్ఞార్థముగా నిర్మింపబడిన శ్రీమహాకామేశ్వరీ కొలువు మండపము కులదైవాన్ని కొలుచుకొను భక్తులకు పవిత్ర వేదికయై భాసిస్తూ యీ యజ్ఞవాటికలో అనంతకాలము కులదేవతారాధనలు నిర్వహింపబడుగాక!

Sri Maha Kameswari Seva Trust

# శ్రీ కామేశ్వరీ దేవి కొలువు (వ్రత) విధానము

చౌదంతివలస గ్రామమలో వెలసియున్న శ్రీ కామేశ్వరీ దేవిని ఆకుండి వంశీయులు తరతరాలుగా కొలుచుకొను వ్రతవిధానము యిందు వివరింపబడినది. కులదేవతను కొలుచుకొను విధానములో కొండొకచో భేదమున్న యెడల తమ-తమ ఆచార సంప్రదాయముల ననుసరించి ఆరాధించెదరు గాక!

కామితార్థములనొసగు శ్రీ కామేశ్వరీ దేవి వ్రతమును నియమనిష్ఠలతో మడి ఆచారములతో కుటుంబ సమేతముగా బంధుమిత్రులతో కూడి చేయుదురు. వారు తమకుమారుల వివాహానంతరము నూతన వధూవరులతోను, శుభకార్యముల అనంతరమును శ్రీకామేశ్వరీదేవి ప్రీత్యర్థం కులదేవతను కొలుచుకుందురు.

ఈకొలువు జరుపుకొనుటకు ఉత్తరాయణము, శుక్లపక్షము, ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారములు ప్రశస్తమని సంస్కృత మూల కథలో చెప్పబడినది. కానీ ప్రస్తుత కాలములో శ్రీకామేశ్వరీదేవిని కొలుచుకొనుటకు ఆది, గురువారములు తప్ప ఇంకేమియును కాల పరిమితులను పాటించుటలేదు. బహుశ దక్షిణాయనములో జరుగు వివాహాది శుభకార్యముల ననుసరించియు తమ సౌలభ్యం, అవకాశము లను పరిగణించియు కావచ్చును. విజ్ఞులు ఈ విషయమును గ్రహించెదరు గాక!

గృహస్థులు ప్రాతః కాలముననే లేచి స్నానమాచరించి శుచియై, పూజాగృహమును* గోమయముతో భూశుద్ధి గావించి, ముగ్గులు పెట్టి, పూలు, మామిడి తోరణములతో అలంకరించెదరు. ముందుగా నానబెట్టిన ఐదు కొలతపాత్రల (మానిక / కుంచము) బియ్యమును ముత్తైదువలు మడిగా దంచి చలిమిడి తయారు చేసెదరు. వడపప్పు, పానకము, ఆవుపాలు, పూజాద్రవ్యములు పాలకొలనుకై పెద్దలోతైన **ఇత్తడి పళ్ళెముతో సహా పూజకు కావలసిన సామగ్రిని సిద్ధము చేసుకొనెదరు.

చౌదంతివలస గ్రామములో శ్రీకామేశ్వరీదేవిని కొలుచుకొను భక్తులు సూర్యోదయమునకు పూర్వమే గుడికి ఈక్రింది విధముగా వెళ్ళి అమ్మవారిని కొలువు మండపమునకు ఆహ్వానించెదరు.

వ్రతకర్తలు పూర్ణకలశమును చేతబట్టి, పసుపు, కుంకుమ, పండ్లు, పూలు తీసుకొని ముత్తైదువలు మంగళవాయిద్యములతో వెంటరాగా, ఉల్లభము క్రిందుగా అమ్మవారి గుడికి నడిచి వచ్చెదరు.

---

***శ్లో॥ గోమయే నాను లిప్తాయామ్ భూమౌయాః కుర్వతే**
**క్రియాః। అనంత ఫలదా విప్రః భవేయుః వై న సంశయః ॥**

(భావము : ఆవుపేడతో అలికిన భూమిపై చేయబడిన కార్యము లన్నియూ నిస్సంశయముగా అనంత ఫలముల నిచ్చును.)

** పూజలకు ఉపయోగించు పాత్రలు బంగారు, వెండి, రాగి, ఇత్తడి శ్రేష్ఠము. స్టీలు, ప్లాస్టిక్ పాత్రలు పూజలలో వాడరాదు.

Sri Maha Kameswari Seva Trust

శ్రీ కామేశ్వరీ దేవిని అర్చించి తన అక్కలతోను, ముక్కోటి దేవతలు, నంది, నాగన్న (నాగేంద్రుడు), అష్టదిక్పాలకులతోను, వచ్చి తమ పూజాగృహమందు కొలువుతీర విచ్చేయమని తమ పూజలందుకొని అనుగ్రహించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థించి ఆహ్వానించెదరు.

అపరాధములను క్షమించమని వేడుకొందురు.

తిరిగి అదే విధముగా మంగళవాద్యములతో శ్రీ మహా కామేశ్వరీ కొలువుమండపము చేరెదరు. అందలి పూజా గృహములో ఉత్తర దిక్కుగా నేర్పరచిన *అష్టదళ పద్మము ముగ్గుపై నూతన వస్త్రము పరచి, దానిపై బియ్యము పోసి, ఆపైన **త్రిదళాకృతి పద్మము నేర్పరచి మండపము నిర్మించవలెను.

---

***అష్ట దళ పద్మం**



****త్రిదళ పద్మం**



గుడిలో శ్రీ కామేశ్వరీ దేవిని అర్చించి తీసుకొని వచ్చిన పూర్ణ కలశమును ఆ త్రిదళ పద్మము మధ్యలో నుంచెదరు. ఆ కలశముపై శ్రీచందన మలదిన తమలపాకు నుంచి దానిపై శ్రీకామేశ్వరీదేవి ప్రతిమను గంధము, కుంకుమలతో అలంకరించి పూజించెదరు. శ్రీకామేశ్వరీ దేవి అక్కలుగా ఏడుగురు ముత్తైదువులను సోదరులుగా నుండదగినవారిని, ఇంకను పేరంటాండ్రుగా ఆరుగురు ముత్తైదువులను కొలువుకు విచ్చేయవలసినదిగా పూజ చేసుకొనే దంపతులు ఆహ్వానించెదరు. ఆ ఊరి బ్రాహ్మణులను పూజకు, భోజనమునకు రమ్మని పిలిచెదరు.

శ్రీకామేశ్వరీదేవి అక్కలైన అసికాంబిక, చీర్వాణి, పేర్వాణి, జక్కులాంబ, ఎన్నికాంబిక, ముగ్ధ, కొండవాణిల ప్రతినిధులుగా ఆకుండి వారి ఆడపడుచులను ( వ్రతకర్తల ఇంటి వారి ఆడపడుచులను) ఏడుగురను ఆహ్వానించి వ్రత మండపములో వారిని ఆసీనులను చేసి, పాదములకు పసుపు రాసి పారాణి పెట్టెదరు. బొట్టుపెట్టి, గంధము పూసి, పూవులు, గాజులాది మంగళ ద్రవ్యముల నొసగి వారిని కామేశ్వరీ దేవి అక్కలుగా భావన చేయుచు శక్తి కొలది వస్త్ర, దక్షిణ, తాంబూలాదుల నొసగి నమస్కరించెదరు. శ్రీ కామేశ్వరీ దేవి సోదరులైన వీరేశ్వరుడు (వీరన్న / వీరభద్రుడు), పోతేశ్వరుడు (పోతన్న / పోతరాజు) స్థానములలో వారి ప్రతినిధులుగా గృహస్తు లిరువురను నాహ్వానించి వ్రత మండప మందు ఆసీనులను చేసెదరు. వ్రతకర్తలు వారికి తిలకధారణము చేసి శక్తికొలది వస్త్ర దక్షిణ

Sri Maha Kameswari Seva Trust

తాంబూలాదు లొసగి వారిని అమ్మవారి తమ్ములుగానే భావన చేయుచు భక్తితో నమస్కరించెదరు. అదే విధముగా పేరంటాండ్రుగా ఆరుగరు ముత్తైదువులను పూజా మండప మందు తగు ఆసనములలో ఆసీనునలను గావించి బొట్టుపెట్టి గంధము పూసి, పాదాలకు పసుపు రాసి, పారాణిపెట్టి పువ్వుల నొసగి శక్తి కొలది వస్త్ర దక్షిణ తాంబూలాదులను, గాజులు, పూలు, పళ్ళు భక్తితో సమర్పించుకొందురు.

కల్పోక్త విధానము ననుసరించి షోడశోపచారములతో పసుపు, కుంకుమ, గంధ పుష్పాదులతో శ్రీకామేశ్వరీదేవిని అర్చించవలెను. చలిమిడి, వడపప్పు, పానకము, అరటి, కొబ్బరి ఫలములు, చెఱకు ముక్కలు, అప్పములు, పాయసమాది భక్ష్యములు, ఆవుపాలు నైవేద్యము పెట్టవలెను.

శ్రీకామేశ్వరీదేవి పూజానంతరము కొలను పాటతో వ్రతము సమాప్తి యగును.తదనంతరము పూజామండపము తూర్పు / ఉత్తర దిశలో శ్రీకామేశ్వరీదేవి * శృంగారం ముగ్గు వేసి (తమ కుటుంబ ఆచార సంప్రదాయముల ననుసరించి) దానిపై పెద్ద ఇత్తడి పళ్ళెము నుంచి దానిలో ఆవుపాలు పోసెదరు. (బ్రహ్మ కొలను ప్రతీక). వ్రతకర్తలు లేదా నూతన వధూవరులు బంగారు కంఠాభరణమును ఆ పాలలో వేసియుంచి పట్టుకొని పళ్ళెములో చుట్టూ సవ్యముగా త్రిప్పుచూ శ్రీకామేశ్వరీదేవి తన అక్కలతో ఆ కొలను జలములలో జలక్రీడలాడుచున్నట్లు భావన చేయుచు లయబద్ధముగా ఆ దేవి కొలనుపాట పాడెదరు. పాట పూర్తి అయిన తరువాత ఆ పళ్ళెంలోని

గోక్షీరములను** ఆనందవాపి తీర్థజలములుగా భావన చేయుచు బంధు సహితముగా మార్జన చేసుకొనవలెను.

పిమ్మట కామేశ్వరీదేవికి నివేదన చేసిన చలిమిడి, వడపప్పు, పానకము, పళ్ళు, ఆ మాత అక్కలకు, సోదరులకు, ముత్తైదువులకు శ్రద్ధాభక్తులతో సమర్పించెదరు. వ్రతకర్తలు తమ కండువా, చీరకొంగు బట్టి వారిని యాచించి చలిమిడిని కొంచెము తీసుకొని అది కామేశ్వర – కామేశ్వరీ దేవతలచే యివ్వబడిన దానినిగా భావన చేసుకుంటూ తాము, తమ కుటుంబము వారు తినవలెను.

తదనంతరము అక్కలకు, పేరంటాండ్రకు, శ్రీమాత సోదరులకు నైవేద్యము పెట్టిన వంటకములను ముందుగా వడ్డించి తరువాత బంధు మిత్రులతో, విచ్చేసిన బ్రాహ్మణులతో భుజించవలెను. బ్రాహ్మణులకు యథాశక్తి దక్షిణ తాంబూలాదు లొసగి సంతుష్టులను చేయవలెను.

---

* శృంగారం ముగ్గు 117 పెజీలొ గలదు

* శృంగారం ముగ్గును వ్రతకర్తలు క్రొత్త చీర కొంగుతో తుడిచి ప్రోగు చేసి పచ్చని చెట్టు మొదలు వద్ద పోయవలెను. (వివాహానంతరము చేయు కొలువు అయినచో నూతన వధువు తన క్రొత్త ఎఱ్ఱ అంచు తెల్ల చీర (కొంగు మూల విల్లు బాణము గుర్తుగా ఎఱ్ఱని దారముతో కుట్టి యుంచిన) కొంగుతో తుడిచెదరు. ఇది ఆకుండివారు తరతరాలుగా పాటిస్తున్న ఆచార సంప్రదాయము.

** చివరకు మిగిలిన గోక్షీరములను పచ్చని చెట్టు క్రింద పోయవలెను.

Sri Maha Kameswari Seva Trust

# శ్రీశ్రీశ్రీ మహాకామేశ్వరి దేవి పూజ

## విఘ్నేశ్వర పూజ

శ్లో॥ ఓమ్ దేవీం వాచమజనయంత దేవాస్తాం విశ్వరూపాః పశవో వదంతి। సానో మంద్రేష మూర్జం దుహానా ధేనుః వాగస్మానుప సుష్టు తైతు ॥ అయం ముహూర్త స్సుముహూర్తోఽస్తు ॥

శ్లో॥ యశ్శివో నామరూపాభ్యాం యా దేవీ సర్వమంగళా ।
తయో స్సంస్మరణా త్పుంసాం సర్వతో జయమంగళమ్ ॥
శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం ।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ విఘ్నోప శాంతయే ॥
తదేవ లగ్నం సుదినం తదేవ తారాబలం చంద్రబలం తదేవ ।
విద్యాబలం దైవబలం తదేవ లక్ష్మీపతే తేంఘ్రియుగం స్మరామి ॥

---

*దీపారాధనచేస్తూ :*

శ్లో॥ భో దీపదేవీ రూపస్త్వం కర్మసాక్షి హ్యావిఘ్నకృత్ ।
యావత్పూజాం కరిష్యామి తావత్వం సిద్ధిదోభవ ॥
దీపారాధన ముహూర్తః సుముహోర్తోస్తు ।

Sri Maha Kameswari Seva Trust

యత్ర యోగేశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః ।
తత్ర శ్రీః విజయో భూతిః ధృవా నీతిర్మతిర్మమ ॥

స్మృతేః సకల కల్యాణ భాజనం యత్ర జాయతే ।
పురుషం త మజం నిత్యం వ్రజామి శరణం హరిమ్ ॥

సర్వదా సర్వకార్యేషు నాస్తి తేషా మమంగళమ్ ।
ఏషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనం హరిః ॥

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః ।
ఏషా మిందీవర శ్యామో హృదయస్థో జనార్దనః ॥

ఆపదామప హర్తారం దాతారం సర్వసంపదాం ।
లోకాభిరామం శ్రీరామం భూయోభూయో నమామ్యహమ్ ॥

సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థసాధికే ।
శరణ్యే త్ర్యయంబకే దేవీ నారాయణి నమోస్తుతే ॥

శ్రీలక్ష్మీనారాయణాభ్యాం నమః। ఉమామహేశ్వరాభ్యాం నమః।
వాణీ హిరణ్యగర్భాభ్యాం నమః। శచీ పురందరాభ్యాం నమః ।
ఇంద్రాది అష్టదిక్పాలక దేవతాభ్యో నమః ।
అరుంధతీ వశిష్టాభ్యాం నమః । శ్రీ సీతారామాభ్యాం నమః ।
మాతాపితృభ్యో నమః । సర్వేభ్యో మహాజనేభ్యో నమః ।

(ఆచమనము చేయుచూ)

ఓం కేశవాయ స్వాహా । ఓం నారాయణాయ స్వాహా ।
ఓం మాధవాయ స్వాహా ।

(ఈ మూడు మంత్రములకు తీర్థముతో ఆచమనము చేయవలెను)

( ఇటుపై ఈ క్రింది మంత్రములు చెప్పవలెను. )

ఓం గోవిందాయ నమః। విష్ణవే నమః। మధుసూదనాయ నమః । త్రివిక్రమాయ నమః । వామనాయ నమః । శ్రీధరాయ నమః। హృషీకేశాయ నమః। పద్మనాభాయ నమః। దామోదరాయ నమః। సంకర్షణాయ నమః। వాసుదేవాయ నమః। ప్రద్యుమ్నాయ నమః। అనిరుద్ధాయ నమః। పురుషోత్తమాయ నమః। అధోక్షజాయ నమః । నారసింహాయ నమః। అచ్యుతాయ నమః। జనార్ధనాయ నమః। ఉపేంద్రాయ నమః। హరయే నమః। శ్రీ కృష్ణాయ నమః॥

(నీటిని పైకి, ప్రక్కలకు, వెనుకకు చల్లుచూ...)

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః। యేతే భూమి భారకాః।
ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

(ప్రాణాయామము చేయుచూ)

ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః,
ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యమ్।
ఓం తత్సవితు ర్వరేణ్యం॥
భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్॥
ఓం ఆపో జ్యోతీ రసోఽ మృతం బ్రహ్మ భూర్భు వస్సువరోమ్॥

(ఈ క్రింది సంకల్పము చెప్పవలెను)

మమ ఉపాత్త సమస్త దురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థం శుభాభ్యాం, శుభే, శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్య బ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే,

భరతవర్షే, భరత ఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ... ప్రదేశే ... మధ్యదేశే, శోభనగృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురు చరణ సన్నిధౌ, అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన, .... నామ సంవత్సరే, .... అయనే, .... ఋతౌ, .... మాసే, ..... పక్షే, ..... తిథౌ, ... వాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవంగుణ విశేషణ విశిష్టాయామ్, శుభతిథౌ, శ్రీమాన్ ..... గోత్రః ..... నామధేయః ధర్మపత్నీ సమేతస్య, మమ సకుటుంబస్య , క్షేమ, స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం, ధర్మార్థ కామ మోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్యర్థం, ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం, లోక కళ్యాణార్థం, వేదసంప్రదాయాభివృద్ధ్యర్థం, పరివార దేవతా సహిత శ్రీ కామేశ్వరీ కులదేవతా ముద్దిస్య శ్రీ కామేశ్వరి దేవతా ప్రీత్యర్థం సంభవిద్భిః పుష్పైః ద్రవ్యైః, సంభవిద్భి రుపచారై సంభవితా నియమేన సంభవితా ప్రకారేణ కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి, ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥

ఆదౌ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం శ్రీ మహాగణపతి పూజాం కరిష్యే। తదంగ కలశారాధనం కరిష్యే ॥

**కలశారాధన :** కలశే గంధ పుష్పాక్షతై రభ్యర్చ్య ॥

(కలశములో గంధ, పుష్ప, అక్షతలు వేసి, కలశమును కుడిచేతితో మూసి)

కలశస్య ముఖే విష్ణుః, కంఠే రుద్ర స్సమాశ్రితః।
మూలే తత్ర స్థితో బ్రహ్మా, మధ్యే మాతృగణా స్మృతాః॥
కుక్షౌతు సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా।
ఋగ్వేదోఽథ యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః।

Sri Mahakameswari Seva Trust

అంగైశ్చ సహితా స్సర్వే కలశాంబు సమాశ్రితాః ॥
ఆ కలశేషుధావతి పవిత్రే పరిషిచ్యతే ఉక్థైర్యజ్ఞేషు వర్ధతే।

**మంత్రము :**

ఓం ఆపోవా ఇదగ్ం సర్వం విశ్వాభూతాన్యాపః। ప్రాణావా ఆపః, పశవ ఆపోఽ న్న మాపోఽ మృతమాప। స్సమ్రాడాపో, విరాడాప, స్స్వరాడాప, శ్చందాగ్ం ష్యాపో। జ్యోతీగ్ం ష్యాపో, యజూగ్ష్యాప, స్సత్యమాప స్సర్వా దేవతా ఆపో, భూర్భువస్సువ రాప ఓమ్ ॥

(ఈ క్రింది శ్లోకములు చదివి శుద్ధోదకమును దేవునిపై, తనపై, పూజా సామాగ్రిపై చల్లవలెను.)

గంగేచ యమునే చైవ గోదావరి సరస్వతీ।
నర్మదే సింధు కావేరి జలేఽస్మిన్ సన్నిధింకురు।
కావేరీ తుంగభద్రా చ, కృష్ణవేణ్యా చ గౌతమీ।
భాగీరథీతి విఖ్యాతాః పంచగంగాః ప్రకీర్తితాః ॥

ఆయాన్తు మమ దురితక్షయ కారకాః। శ్రీ మహాగణాధిపతి పూజార్థం కలశోదకేన దేవం, ఆత్మానం, పూజాద్రవ్యాణి సంప్రోక్ష్య ॥

**గణపతి ప్రాణప్రతిష్ఠాపనము :**

ఓం అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహనో దేహి భోగమ్। జ్యోక్పశ్యేమ సూర్యముచ్చరం తమనుమతే మృడయానః స్వస్తి॥

అమృతం వై ప్రాణా అమృతమాపః, ప్రాణానేవ యథాస్థాన ముపహ్వయతే। స్థిరోభవ, వరదోభవ, సుముఖోభవ, సుప్రసన్నోభవ, స్థిరాసనంకురు। శ్రీ మహాగణాధిపతి ప్రాణప్రతిష్ఠాపన ముహూర్త స్సుముహూర్తోస్తు ॥

**ధ్యానం :** (ఈ క్రింది మంత్రము చదువుచూ ధ్యానము చేయవలెను)

ఓం గణానాం త్వా గణపతిగ్ం హవామహే,
కవిం కవీనా ముపమశ్రవస్తమమ్ ।
జ్యేష్ఠరాజం బ్రహ్మణాం బ్రహ్మణస్పత
ఆన శ్శృణ్వ న్నూతిభిస్సీద సాదనం ॥

ఓమ్ శ్రీ మహాగణాధిపతయే నమః, ధ్యాయామి.

**ఆవాహనము :** (అక్షత లుంచుచూ)

ఓమ్ శ్రీ మహాగణాధిపతయే నమః ఆవాహయామి । సువర్ణ రత్నఖచిత సింహాసనం సమర్పయామి । పాదయోః పాద్యం సమర్పయామి । హస్తయోః అర్ఘ్యం సమర్పయామి. ముఖే ఆచమనీయం సమర్పయామి। స్నపయామి । పంచామృత స్నానం సమర్పయామి।

**స్నానం**(జలములు జల్లుచూ)

ఓం ఆపోహిష్ఠా మయోభువః స్తాన ఊర్జే దధాతన । మహేరణాయ చక్షసే । యోవశ్శివతమో రసః తస్య భాజయతే హనః ఉశతీరివ మాతరః తస్మా అరఙ్గ మామవో యస్య క్షయాయ జిన్వథ । ఆపోజనయథాచనః ॥

శ్రీ మహా గణాధిపతయే నమః । శుద్ధోదక స్నానం సమర్పయామి॥ స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి।

**వస్త్రము :** (వస్త్రము వేయుచూ)

అభి వస్త్రా సువసనా న్యృషాభి ధేనూస్సుదుఘాః పూయమానాః అభిచంద్రా భర్త వేనో హిరణ్యాభ్యశ్వాన్ । రథినో దేవసోమ ॥

శ్రీ మహా గణాధిపతయే నమః। వస్త్రయుగ్మం సమర్పయామి ॥

**యజ్ఞోపవీతము :** (యజ్ఞోపవీతము వేయుచూ)

యజ్ఞోపవీతం పరమం పవిత్రం ప్రజాపతేర్యత్సహజం పురస్తాత్। ఆయుష్యమగ్ర్యం ప్రతిముఞ్చ శుభ్రం యజ్ఞోపవీతం బలమస్తు తేజ। శ్రీమహాగణాధిపతయే నమః। యజ్ఞోపవీతం సమర్పయామి॥

**గంధము :** (గంధము నలంకరించుచూ)

గంధద్వారాం దురాధర్షాం నిత్యపుష్టాం కరీషిణీమ్। ఈశ్వరీగ్ం సర్వభూతానాం తామిహోపహ్వయే శ్రియమ్ ॥

శ్రీ మహాగణాధిపతయే నమః। దివ్య శ్రీగంధం సమర్పయామి।

**అక్షతలతో :** (అక్షతలు, దూర్వము(గరిక) లతో, పూజించుచూ)

ఓం ఆయనేతే పరాయణే దూర్వారోహన్తు పుష్పిణీః।
హ్రదాశ్చ పుండరీకాణి సముద్రస్య గృహా ఇమే ॥

శ్రీ మహాగణాధిపతయే నమః। గంధ స్యోపరి అలంకరణార్థం అక్షతాన్ సమర్పయామి। దూర్వాక్షతైః పూజయామి।

**పుష్పములతో :** (పుష్పములతో పూజించుచూ)

ఓం సుముఖాయ నమః। ఓం ఏకదన్తాయ నమః। ఓం కపిలాయ నమః। ఓం గజకర్ణకాయ నమః। ఓం లంబోదరాయ నమః। ఓం వికటాయ నమః। ఓం విఘ్నరాజాయ నమః। ఓం గణాధిపాయ నమః। ఓం ధూమకేతవే నమః। ఓం గణాధ్యక్షాయ నమః। ఓం ఫాలచన్ద్రాయ నమః। ఓం గజాననాయ నమః।

ఓం వక్రతుండాయ నమః। ఓం శూర్పకర్ణాయ నమః।
ఓం హేరంబాయ నమః। ఓం స్కంద పూర్వజాయ నమః।
ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః ॥
శ్రీ మహాగణాధిపతయే నమః। నానావిధ పరిమళ పత్ర పుష్పాణి పూజయామి॥

**ధూపమ్ :** (అగరువత్తులు ధూపం చూపించుచూ)

ఓం వనస్పత్యుద్భవై ర్దివ్యైర్నానాగంధైస్సు సంయుతః।
ఆఘ్రేయస్సర్వ దేవానాం ధూపోఽయం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ మహాగణాధిపతయే నమః। ధూప మాఘ్రాపయామి।

**దీపం :** (దీపము వెలిగించుచూ)

సాజ్యం త్రివర్తి సంయుక్తం వహ్నినా యోజితం మయా।
గృహాణ మఙ్గళం దీపం త్రైలోక్య తిమిరాపహమ్।
భక్త్యాదీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే।
త్రాహిమాన్నరకాద్ఘోరాః దివ్యజ్యోతిర్నమోఽ స్తుతే ॥
శ్రీ మహాగణాధిపతయే నమః। దీపం దర్శయామి।
ధూప దీపానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి।

**నైవేద్యం :** (నివేదన చేయుచూ)

ఓం భూర్భువస్సువః। తత్సవితుర్వరేణ్యం। భర్గోదేవస్య ధీమహి। ధియోయోనః ప్రచోదయాత్। సత్యంత్వర్తేన పరిషించామి। అమృతమస్తు। అమృతోపస్తరణమసి ॥
ఓం ప్రాణాయ స్వాహా। ఓం అపానాయ స్వాహా। ఓం వ్యానాయ స్వాహా

Sri Mahakameswari Seva Trust

ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ స్వాహా।
శ్రీ మహాగణాధిపతయే నమః। గుడోపహార నైవేద్యం సమర్పయామి॥
మధ్యే మధ్యే పానీయం సమర్పయామి ॥ అమృతాపిధానమసి ।
ఉత్తరాపోశనం సమర్పయామి । హస్తౌ ప్రక్షాళయామి । పాదౌ
ప్రక్షాళయామి। శుద్ధాచమ నీయం సమర్పయామి॥
(పళ్లెంలో నీరు వదలిపెట్టాలి.)

**తాంబూలం :** (తాంబూలము సమర్పించుచూ)
పూగీ ఫలైస్సకర్పూరై ర్నాగవల్లీ దళైర్యుతం ।
ముక్తాచూర్ణ సమాయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ మహాగణాధిపతయే నమః। తాంబూలం సమర్పయామి ।

**నీరాజనం :** (నీరాజనము సమర్పించుచూ)

వేదాహ మేతమ్ పురుషం మహాంతమ్। ఆదిత్యవర్ణం తమసస్తు పారే । సర్వాణి రూపాణి విచిత్య ధీరః। నామాని కృత్వాఽ భివదన్ యదాస్తే॥ శ్రీ మహాగణాధిపతయే నమః। ఆనంద కర్పూర నీరాజనం దర్శయామి। నీరాజనానంతరం శుద్ధ ఆచమనీయమ్ సమర్పయామి।

**మంత్ర పుష్పము :** ( నమస్కరిస్తు )

సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః। లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః। ధూమకేతు ర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః। వక్రతుండ శ్శూర్పకర్ణః హేరంబః స్కందపూర్వజః। షోడశైతాని నామాని యః పఠే చ్ఛృణుయాదపి। విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమేతథా। సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య

Sri Maha Kameswari Seva Trust

నజాయతే ॥ శ్రీ మహాగణాధిపతయే నమః। సువర్ణ మంత్రపుష్పం సమర్పయామి। ( పువ్వులు, అక్షతలు సమర్పించవలెను ).

**ప్రదక్షిణ :**

ఆత్మ ప్రదక్షిణ నమస్కరాన్ సమర్పయామి ।
యస్య స్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు ।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే గణాధిపమ్ ॥
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం గణాధిప ।
యత్పూజితం మయాదేవ పరిపూర్ణం తదస్తుతే ॥

అనయా ధ్యాన ఆవాహనాది షోడశోపచార పూజాయా భగవాన్ సర్వాత్మకః। శ్రీ మహాగణాధిపతిః సుప్రీతః సుప్రసన్నః వరదోభవతు। (అక్షతలు, నీళ్ళు పళ్ళెంలో విడువవలెను.)

ఉత్తరే శుభకర్మణి। అవిఘ్నమస్తు। ఇతి భవన్తో బృవంతు।

**సదస్యులు :** ఉత్తరే శుభకర్మణి । అవిఘ్నమస్తు ।
శ్రీ మహాగణపతి ప్రసాదం శిరసా గృహ్ణామి ॥

సహస్ర పరమా దేవి శతమూలాశతాంకుర సర్వగ్ం హరతుమే పాపం దూర్వా దుస్వప్న నాశనీ ॥

**ఉద్వాసన :** యజ్ఞేన యజ్ఞ మయజంత దేవాః । తానిధర్మాణి ప్రథమా న్యాసన్ తేహనాకం మహిమాన స్సచంతే। యత్ర పూర్వే సాధ్యాస్సంతి దేవాః । శ్రీ మహాగణాధిపతిం యథాస్థానం ఉద్వాసయామి । శోభనకాలే పునరాగమనాయచ ।

(పూజ చేసిన పసుపు గణపతిని తీసి ఈశాన్యభాగంలో పెట్టాలి.)

Sri Mahakameswari Seva Trust

# శ్రీ మహాకామేశ్వరీ దేవి పూజ

శ్రీ పరివార దేవతా సహిత శ్రీ కామేశ్వరీ కులదేవతాయ నమః।
పునరాచమ్య।
ఓం కేశవాయ స్వాహా। ఓం నారాయణాయ స్వాహా। ఓం మాధవాయ స్వాహా। ఓం గోవిందాయ నమః। విష్ణవే నమః। మధుసూదనాయ నమః। త్రివిక్రమాయ నమః। వామనాయ నమః। శ్రీధరాయ నమః। హృషీకేశాయ నమః। పద్మనాభాయ నమః। దామోదరాయ నమః। సంకర్షణాయ నమః। వాసుదేవాయ నమః। ప్రద్యుమ్నాయ నమః। అనిరుద్ధాయ నమః। పురుషోత్తమాయ నమః। అధోక్షజాయ నమః। నారసింహాయ నమః। అచ్యుతాయ నమః। జనార్దనాయ నమః। ఉపేంద్రాయ నమః। హరయే నమః। శ్రీ కృష్ణాయ నమః॥
(నీళ్ళు తనచుట్టూ చల్లుకొనుచూ)

**ఋగ్వేదులకు క్రింది మంత్రము :**

పృథి వ్యాహ మేరుపృష్ఠో ఋషిః।కూర్మోదేవతా సుతలం ఛందః। ఆసనే వినియోగః। అనంతాశాయనమః। ప్రణవస్య పరబ్రహ్మఋషిః। పరమాత్మా దేవతా। దైవీ గాయత్రీ ఛందః। ప్రాణాయామే వినియోగః।

**యజుర్వేదులకు క్రింది మంత్రము :**

ఉత్తిష్ఠంతు భూత పిశాచాః। యేతే భూమి భారకాః। ఏతేషా మవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥

**ప్రాణాయామము :**

ఓం భూః, ఓం భువః, ఓగ్ం సువః, ఓం మహః, ఓం జనః, ఓం తపః, ఓగ్ం సత్యమ్. ఓం తత్సవితు ర్వరేణ్యం ॥ భర్గో దేవస్య ధీమహి । ధియో యో నః ప్రచోదయాత్ ॥ ఓ మాపో జ్యోతీ రసోఽ మృతం బ్రహ్మ భూర్భు వస్సువరోమ్ ॥

**సంకల్పము :** (ఈ క్రింది సంకల్పము చెప్పవలెను)

మమ ఉపాత్త దురితక్షయ ద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం శుభే, శోభనే ముహూర్తే, శ్రీ మహావిష్ణో రాజ్ఞయా, ప్రవర్తమానస్య, అద్యబ్రహ్మణః, ద్వితీయ పరార్థే, శ్వేత వరాహకల్పే, వైవస్వత మన్వంతరే, కలియుగే, ప్రథమపాదే, జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే, మేరోర్దక్షిణ దిగ్భాగే, శ్రీశైలస్య ... ప్రదేశే (రెండు జీవ నదులు) ... నదీ మధ్యదేశే, శోభనగృహే, సమస్త దేవతా బ్రాహ్మణ హరిహర గురుచరణ సన్నిధౌ అస్మిన్ వర్తమాన వ్యావహారిక చాంద్రమానేన, .... నామ సంవత్సరే, .... అయనే, .... ఋతౌ, .... మాసే, ..... పక్షే, ..... తిథౌ, ... వాసరే, శుభనక్షత్రే, శుభయోగే, శుభకరణే, ఏవంగుణ విశేషణ విశిష్టాయామ్, శుభతిథౌ, శ్రీమాన్ .... గోత్రః .... నామధేయః ధర్మపత్నీ సమేతః శ్రీమతః .... గోత్రస్య, ..... నామధేయస్య, ధర్మపత్నీ సమేతస్య, మమ సకుటుంబానామ్ క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధ్యర్థం ధర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫలపురుషార్థ సిద్ధ్యర్థం పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం సకల శ్రేయోభి వృద్ధ్యర్థం సర్వ గ్రహదోష పరిహారార్థం పరివార దేవతా సహిత శ్రీ మత్కామేశ్వరీ దేవతా ముద్దిస్య శ్రీకామేశ్వరీ దేవతా ప్రీత్యర్థం సంభవిద్భిః ద్రవ్యైః

Sri Maha Kameswari Seva Trust

సంభవిద్భిః పుష్పైః సంభవిద్భి రుపచారైః సంభవితా నియమేన, సంభవితా ప్రకారేణ, శ్రీ సూక్త విధాన, కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి, ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే॥

(పూజా గృహములో ఉత్తరభాగమున గోమయముతో భూశుద్ధి గావించి అష్టదళ పద్మం ముగ్గువేసి దానిపై క్రొత్త వస్త్రమును పరచి అందు 5 కొలతపాత్రల బియ్యము పోసి మండపము నేర్పరచవలెను.)

**మండపారాధన :**

ఓం–ఐం–హ్రీం–శ్రీం తుష్ట్యై నమః 440
ఓం–ఐం–హ్రీం–శ్రీం పుష్ట్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మత్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ధృత్యై నమః

Sri Mala Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం శాంత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్వస్తిమత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కాంత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నందిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విఘ్ననాశిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం తేజోవత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం త్రినయనాయై నమః 450
ఓం-ఐం-హ్రీం-శ్రీం లోలాక్ష్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కామరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మాలిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం హంసిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మాత్రే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మలయాచలవాసిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సుముఖ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నళిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సుభ్రువే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శోభనాయై నమః 460
ఓం-ఐం-హ్రీం-శ్రీం సురనాయికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కలకంఠ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కాంతిమత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం క్షోభిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సూక్ష్మరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వజ్రేశ్వర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వామదేవ్యై నమః

Sri Mahakaleswar Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం వయోఽ వస్థావివర్జితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సిద్ధేశ్వర్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సిద్ధవిద్యాయై నమః 470
ఓం–ఐం–హ్రీం–శ్రీం సిద్ధమాత్రే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యశస్విన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విశుద్ధిచక్రనిలయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఆరక్తవర్ణాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిలోచనాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఖట్వాంగాదిప్రహరణాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వదనైకసమన్వితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పాయసాన్నప్రియాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్వక్స్థాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పశులోకభయంకర్యై నమః 480
ఓం–ఐం–హ్రీం–శ్రీం అమృతాదిమహాశక్తిసంవృతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం డాకినీశ్వర్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అనాహతాబ్జనిలయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం శ్యామాభాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వదనద్వయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దంష్ట్రోజ్జ్వలాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అక్షమాలాదిధరాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం రుధిరసంస్థితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కాళరాత్ర్యాదిశక్త్యౌఘవృతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం స్నిగ్ధౌదనప్రియాయై నమః 490
ఓం–ఐం–హ్రీం–శ్రీం మహావీరేంద్రవరదాయై నమః

Sri Mahakameswari Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం రాకిణ్యంబాస్వరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మణిపూరాబ్జనిలయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వదనత్రయసంయుతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వజ్రాదికాయుధోపేతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం డామర్యాదిభిరావృతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం రక్తవర్ణాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మాంసనిష్ఠాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం గుడాన్నప్రీతమానసాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సమస్తభక్తసుఖదాయై నమః 500
ఓం–ఐం–హ్రీం–శ్రీం లాకిన్యంబాస్వరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం స్వాధిష్ఠానాంబుజగతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం చతుర్వక్త్రమనోహరాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం శూలాద్యాయుధసంపన్నాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పీతవర్ణాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అతిగర్వితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మేదోనిష్ఠాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మధుప్రీతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బందిన్యాదిసమన్వితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దధ్యన్నాసక్తహృదయాయై నమః 510
ఓం–ఐం–హ్రీం–శ్రీం కాకినీరూపధారిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మూలాధారాంబుజారూఢాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పంచవక్త్రాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అస్థిసంస్థితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అంకుశాదిప్రహరణాయై నమః

Sri MahaKanneswara Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం వరదాదినిషేవితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ముద్గౌదనాసక్తచిత్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సాకిన్యంబాస్వరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఆజ్ఞాచక్రాబ్జనిలయాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శుక్లవర్ణాయై నమః 520
ఓం-ఐం-హ్రీం-శ్రీం షడాననాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మజ్జా సంస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం హంసవతీముఖ్యశక్తిసమన్వితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం హరిద్రాన్నైకరసికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం హాకినీరూపధారిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సహస్రదళపద్మస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వవర్ణోపశోభితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వాయుధధరాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శుక్లసంస్థితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వతోముఖ్యై నమః 530
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వౌదనప్రీతచిత్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం యాకిన్యంబాస్వరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్వాహాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్వధాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అమత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మేధాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శ్రుత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్మృత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అనుత్తమాయై నమః

Sri Maha Rajeswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం పుణ్యకీర్త్యై నమః 540
ఓం-ఐం-హ్రీం-శ్రీం పుణ్యలభ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పుణ్యశ్రవణకీర్తనాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పులోమజార్చితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బంధమోచన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బంధురాలకాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విమర్శరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విద్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వియదాదిజగత్ప్రసవే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వవ్యాధిప్రశమన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వమృత్యునివారిణ్యై నమః 550
ఓం-ఐం-హ్రీం-శ్రీం అగ్రగణ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అచింత్యరూపాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కలికల్మషనాశిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కాత్యాయన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కాలహంత్ర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కమలాక్షనిషేవితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం తాంబూలపూరితముఖై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దాడిమీకుసుమప్రభాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మృగాక్ష్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మోహిన్యై నమః 560
ఓం-ఐం-హ్రీం-శ్రీం ముఖ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మృడాన్యై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం మిత్రరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నిత్యతృప్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం భక్తనిధయే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నియంత్ర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నిఖిలేశ్వర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మైత్ర్యాదివాసనాలభ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహాప్రళయసాక్షిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరాశక్త్యై నమః 570
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరానిష్ఠాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రజ్ఞానఘనరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మాధ్వీపానాలసాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మత్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మాతృకావర్ణరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహాకైలాసనిలయాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మృణాళమృదుదోర్లతాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహనీయాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దయామూర్త్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహాసామ్రాజ్యశాలిన్యై నమః 580
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఆత్మవిద్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహావిద్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శ్రీవిద్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కామసేవితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శ్రీషోడశాక్షరీవిద్యాయై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం త్రికూటాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కామకోటికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కటాక్షకింకరీభూతకమలాకోటిసేవితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శిరఃస్థితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం చంద్రనిభాయై నమః 590
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఫాలస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఇంద్రధనుః ప్రభాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం హృదయస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రవిప్రఖ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం త్రికోణాంతర దీపికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దాక్షాయణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దైత్యహంత్ర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దక్షయజ్ఞవినాశిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దరాందోళితదీర్ఘాక్ష్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దరహాసోజ్జ్వలన్ముఖ్యై నమః 600
ఓం-ఐం-హ్రీం-శ్రీం గురుమూర్త్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం గుణనిధయే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం గోమాత్రే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం గుహజన్మభువే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దేవేశ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దండనీతిస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దహరాకాశరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రతిపన్ముఖ్యరాకాంతతిథిమండలపూజితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కళాత్మికాయై నమః

Sri Maha Kaleswar Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం కళానాథాయై నమః 610
ఓం–ఐం–హ్రీం–శ్రీం కావ్యాలాపవినోదిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సచామరరమావాణీసవ్యదక్షిణసేవితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఆదిశక్త్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అమేయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఆత్మనే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పరమాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పావనాకృతయే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అనేక కోటిబ్రహ్మాండ జనన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దివ్యవిగ్రహాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం క్లీంకార్యై నమః 620
ఓం–ఐం–హ్రీం–శ్రీం కేవలాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం గుహ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కైవల్యపదదాయిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిపురాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిజగద్వంద్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిమూర్త్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిదశేశ్వర్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్ర్యక్షర్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దివ్యగంధాఢ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సిందూరతిలకాంచితాయై నమః 630
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఉమాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం శైలేంద్రతనయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం గౌర్యై నమః

Sri Mahakameswari Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం గంధర్వసేవితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విశ్వగర్భాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం స్వర్ణగర్భాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అవరదాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వాగధీశ్వర్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ధ్యానగమ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అపరిచ్ఛేద్యాయై నమః 640
ఓం–ఐం–హ్రీం–శ్రీం జ్ఞానదాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం జ్ఞానవిగ్రహాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సర్వవేదాంతసంవేద్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సత్యానందస్వరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం లోపాముద్రార్చితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం లీలాక్లప్తబ్రహ్మాండమండలాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అదృశ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దృశ్యరహితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విజ్ఞాత్ర్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వేద్యవర్జితాయై నమః 650
ఓం–ఐం–హ్రీం–శ్రీం యోగిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యోగదాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యోగ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యోగానందాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యుగంధరాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఇచ్ఛాశక్తిజ్ఞానశక్తిక్రియాశక్తిస్వరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సర్వాధారాయై నమః

Sri Maha Rajeswari Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం సుప్రతిష్ఠాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సదసద్రూపధారిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అష్టమూర్త్యై నమః 660
ఓం–ఐం–హ్రీం–శ్రీం అజాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం జైత్రై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం లోకయాత్రావిధాయిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఏకాకిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం భూమరూపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం నిర్ద్వైతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ద్వైతవర్జితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అన్నదాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వసుదాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వృద్ధాయై నమః 670
ఓం–ఐం–హ్రీం–శ్రీం బ్రహ్మాత్మైక్యస్వరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బృహత్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బ్రాహ్మణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బ్రాహ్మ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బ్రహ్మానందాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బలిప్రియాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం భాషారూపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బృహత్సేనాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం భావాభావవివర్జితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సుఖారాధ్యాయై నమః 680
ఓం–ఐం–హ్రీం–శ్రీం శుభకర్యై నమః

Sri Mahakameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం శోభనాసులభాగత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రాజరాజేశ్వర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రాజ్యదాయిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రాజ్యవల్లభాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రాజత్కృపాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రాజపీఠనివేశితనిజాశ్రితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రాజ్యలక్ష్మ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కోశనాథాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం చతురంగబలేశ్వర్యై నమః 690
ఓం-ఐం-హ్రీం-శ్రీం సామ్రాజ్యదాయిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సత్యసంధాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సాగరమేఖలాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దీక్షితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దైత్యశమన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వలోకవశంకర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వార్ధదాత్ర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సావిత్ర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సచ్చిదానందరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దేశకాలాపరిచ్ఛిన్నాయై నమః 700
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వగాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వమోహిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సరస్వత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శాస్త్రమయ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం గుహాంబాయై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం గుహ్యరూపిణ్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వోపాధివినిర్ముక్తాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం సదాశివ పతివ్రతాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం సంప్రదాయేశ్వర్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం సాధ్వ్యై నమః 710<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం గురుమండలరూపిణ్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం కులోత్తీర్ణాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం భగారాధ్యాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం మాయాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం మధుమత్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహ్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం గణాంబాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం గుహ్యకారాధ్యాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం కోమలాంగ్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం గురుప్రియాయై నమః 720<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్వతంత్రాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వతంత్రేశ్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం దక్షిణామూర్తిరూపిణ్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం సనకాది సమారాధ్యాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం శివజ్ఞాన ప్రదాయిన్యై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం చిత్కలాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఆనందకలికాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రేమరూపాయై నమః<br>
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రియంకర్యై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం నామపారాయణప్రీతాయై నమః 730
ఓం-ఐం-హ్రీం-శ్రీం నందివిద్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నటేశ్వర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మిథ్యాజగదధిష్ఠానాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ముక్తిదాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ముక్తిరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం లాస్యప్రియాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం లయకర్త్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం లజ్జాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రంభాదివందితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం భవదావసుధావృష్ట్యై నమః 740
ఓం-ఐం-హ్రీం-శ్రీం పాపారణ్యదవానలాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దౌర్భాగ్యతూలవాతూలాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం జరాధ్వాంతరవిప్రభాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం భాగ్యాబ్ధిచంద్రికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం భక్తచిత్తకేకిఘనాఘనాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం రోగపర్వతదంభోళ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మృత్యుదారుకుఠారికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహేశ్వర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహాకాళ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహాగ్రాసాయై నమః 750
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహాశనాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అపర్ణాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం చండికాయై నమః

ఓం–ఐం–హ్రీం–శ్రీం చండముండాసుర నిషూదిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం క్షరాక్షరాత్మికాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సర్వలోకేశ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విశ్వధారిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రివర్గదాత్ర్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సుభగాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్ర్యంబకాయై నమః 760
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిగుణాత్మికాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం స్వర్గాపవర్గదాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం శుద్ధాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం జపాపుష్పనిభాకృత్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ఓజోవత్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ద్యుతిధరాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యజ్ఞరూపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ప్రియవ్రతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దురారాధ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దురాధర్షాయై నమః 770
ఓం–ఐం–హ్రీం–శ్రీం పాటలీకుసుమ ప్రియాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మహత్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మేరునిలయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మందారకుసుమప్రియాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వీరారాధ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విరాడ్రూపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విరజాయై నమః

Sri Mahakameswari Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం విశ్వతోముఖ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ప్రత్యగ్రూపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పరాకాశాయై నమః 780
ఓం–ఐం–హ్రీం–శ్రీం ప్రాణదాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ప్రాణరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మార్తాండభైరవారాధ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం మంత్రిణీన్యస్తరాజ్యధురే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిపురేశ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం జయత్సేనాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం నిస్త్రైగుణ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పరాపరాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సత్యజ్ఞానానందరూపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సామరస్యపరాయణాయై నమః 790
ఓం–ఐం–హ్రీం–శ్రీం కపర్దిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కళామాలాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కామదుఘే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కామరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కళానిధయే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కావ్యకళాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం రసజ్ఞాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం రసశేవధయే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పుష్టాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పురాతనాయై నమః 800
ఓం–ఐం–హ్రీం–శ్రీం పూజ్యాయై నమః

ఓం-ఐం-హ్రీం-శ్రీం పుష్కరాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పుష్కరేక్షణాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరస్మైజ్యోతిషే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరస్మైధామ్నే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరమాణవే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరాత్పరాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పాశహస్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పాశహంత్ర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరమంత్రవిభేదిన్యై నమః 810
ఓం-ఐం-హ్రీం-శ్రీం మూర్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అమూర్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అనిత్యతృప్తాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మునిమానసహంసికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సత్యవ్రతాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సత్యరూపాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వాంతర్యామిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బ్రహ్మాణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బ్రహ్మాణే నమః 820
ఓం-ఐం-హ్రీం-శ్రీం జనన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బహు రూపాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బుధార్చితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రసవిత్ర్యై నమః

ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రచండాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఆజ్ఞాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రతిష్ఠాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రకటాకృత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రాణేశ్వర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రాణదాత్ర్యై నమః 830
ఓం-ఐం-హ్రీం-శ్రీం పంచాశత్పీఠరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విశృంఖలాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వివిక్తస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వీరమాత్రే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వియత్ప్రసువే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ముకుందాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ముక్తినిలయాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మూలవిగ్రహరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం భావజ్ఞాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం భవరోగఘ్న్యై నమః 840
ఓం-ఐం-హ్రీం-శ్రీం భవచక్రప్రవర్తిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఛందస్సారాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శాస్త్రసారాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మంత్రసారాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం తలోదర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఉదారకీర్తయే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఉద్దామవైభవాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వర్ణరూపిణ్యై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం జన్మమృత్యుజరాతప్తజనవిశ్రాంతి దాయిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సర్వోపనిషదుద్ఘుష్టాయై నమః 850
ఓం–ఐం–హ్రీం–శ్రీం శాంత్యతీత కళాత్మికాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం గంభీరాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం గగనాంతస్థాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం గర్వితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం గానలోలుపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కల్పనారహితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కాష్ఠాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కాంతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కాంతార్థ విగ్రహాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కార్యకారణ నిర్ముక్తాయై నమః 860
ఓం–ఐం–హ్రీం–శ్రీం కామకేళి తరంగితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కనత్కనకతాటంకాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం లీలావిగ్రహ ధారిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అజాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం క్షయవినిర్ముక్తాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ముగ్ధాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం క్షిప్రప్రసాదిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అంతర్ముఖ సమారాధ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బహిర్ముఖ సుదుర్లభాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రయ్యై నమః 870
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రివర్గ నిలయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిస్థాయై నమః

Sri Mahakameswari Seva Trust

ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిపురమాలిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం నిరామయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం నిరాలంబాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం స్వాత్మారామాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సుధాసృత్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సంసారపంకనిర్మగ్నసముద్ధరణపండితాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యజ్ఞప్రియాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యజ్ఞకర్త్ర్యై నమః 880
ఓం–ఐం–హ్రీం–శ్రీం యజమానస్వరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ధర్మాధారాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ధనాధ్యక్షాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం ధనధాన్య వివర్ధిన్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విప్రప్రియాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విప్రరూపాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విశ్వభ్రమణకారిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విశ్వగ్రాసాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం విద్రుమాభాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వైష్ణవ్యై నమః 890
ఓం–ఐం–హ్రీం–శ్రీం విష్ణురూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అయోనయే నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యోనినిలయాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కూటస్థాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం కులరూపిణ్యై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం వీరగోష్ఠీప్రియాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వీరాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నైష్కర్మ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం నాదరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విజ్ఞాన కలనాయై నమః 900
ఓం-ఐం-హ్రీం-శ్రీం కల్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విదగ్ధాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బైందవాసనాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం తత్త్వాధికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం తత్త్వమయ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం తత్త్వమర్థ స్వరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సామగాన ప్రియాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సౌమ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సదాశివకుటుంబిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సవ్యాపసవ్యమార్గస్థాయై నమః 910
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వాపద్వినివారిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్వస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్వభావమధురాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ధీరాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ధీరసమర్చితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం చైతన్యార్ఘ్యసమారాధ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం చైతన్యకుసుమప్రియాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సదోదితాయై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం సదాతుష్టాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం తరుణాదిత్య పాటలాయై నమః 920
ఓం-ఐం-హ్రీం-శ్రీం దక్షిణాదక్షిణారాధ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం దరస్మేరముఖాంబుజాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కౌలిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కేవలాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అనర్ఘ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం కైవల్యపదదాయిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్తోత్రప్రియాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం స్తుతిమత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శ్రుతిసంస్తుత వైభవాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మనస్విన్యై నమః 930
ఓం-ఐం-హ్రీం-శ్రీం మానవత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మహేశ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం మంగళాకృత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విశ్వమాత్రే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం జగద్ధాత్ర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విశాలాక్ష్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం విరాగిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ప్రగల్భాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరమోదారాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పరామోదాయై నమః 940
ఓం-ఐం-హ్రీం-శ్రీం మనోమయ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వ్యోమకేశ్యై నమః

Sri Maha Kaleswar Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం విమానస్థాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వజ్రిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం వామకేశ్వర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పంచయజ్ఞ ప్రియాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పంచప్రేతమంచాధిశాయిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పంచమ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పంచభూతేశ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం పంచసంఖ్యోపచారిణ్యై నమః 950
ఓం-ఐం-హ్రీం-శ్రీం శాశ్వత్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శాశ్వతైశ్వర్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శర్మదాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శంభుమోహిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ధరాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ధరసుతాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ధన్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ధర్మిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ధర్మవర్ధిన్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం లోకాతీతాయై నమః 960
ఓం-ఐం-హ్రీం-శ్రీం గుణాతీతాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వాతీతాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శమాత్మికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బంధూకకుసుమప్రఖ్యాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం బాలాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం లీలావినోదిన్యై నమః

ఓం–ఐం–హ్రీం–శ్రీం సుమంగళ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సుఖకర్త్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సువేషాఢ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం సువాసిన్యై నమః 970
ఓం–ఐం–హ్రీం–శ్రీం సువాసిన్యర్చనప్రీతాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం శోభనాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం శుద్ధమానసాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం బిందుతర్పణసంతుష్టాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం పూర్వజాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిపురాంబికాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం దశముద్రాసమారాధ్యాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిపురా శ్రీవశంకర్త్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం జ్ఞానముద్రాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం జ్ఞానగమ్యాయై నమః 980
ఓం–ఐం–హ్రీం–శ్రీం జ్ఞానజ్ఞేయస్వరూపిణ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం యోనిముద్రాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిఖండేశ్యై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రిగుణాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అంబాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం త్రికోణగాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అనఘాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం అద్భుతచారిత్రాయై నమః
ఓం–ఐం–హ్రీం–శ్రీం వాంఛితార్థ ప్రదాయిన్యై నమః

Sri Maha Kameswari Seva Trust

ఓం-ఐం-హ్రీం-శ్రీం అభ్యాసాతిశయజ్ఞాతాయై నమః 990
ఓం-ఐం-హ్రీం-శ్రీం షడధ్వాతీతరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అవ్యాజకరుణామూర్తయే నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం అజ్ఞానధ్వాంతదీపికాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం ఆబాలగోప విదితాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం సర్వానుల్లంఘ్యశాసనాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శ్రీచక్రరాజనిలయాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శ్రీమత్త్రిపురసుందర్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శివాయై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం శివశక్త్యైక్యరూపిణ్యై నమః
ఓం-ఐం-హ్రీం-శ్రీం లలితాంబికాయై నమః 1000

ఇతి శ్రీ లలితా సహస్ర నామావళిః సంపూర్ణా ।

శ్రీ కామేశ్వరిదేవ్యై నమః నానావిధ పరిమళ పత్ర పుష్ప కుంకుమ అక్షతాన్ పూజాన్ సమర్పయామి ।

**ధూపం :** ఆపస్రజంతు స్నిగ్ధాని చిక్లీత వసమే గృహే।
నిచదేవీం మాతరం శ్రియం వాసయ మే కులే ॥

శ్లో॥ వృక్ష నిర్యాశ రూపంచ గంధ ద్రవ్యాది సంయుతం ।
శ్రీకృష్ణకాంతే ధూపంచ పవిత్రం ప్రతిగృహ్యతాం ॥

శ్రీ కామేశ్వరిదేవ్యై నమః - ధూప మాఘ్రాపయామి ।

(అగరువత్తులు వెలిగించవలెను)

**దీపం :**

ఆర్ద్రాం పుష్కరిణీం పుష్టిం సువర్ణాం హేమమాలినీమ్।
సూర్యాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥

శ్లో॥ జగచ్చక్షు స్వరూపంచ ప్రాణరక్షణ కారణం।
ప్రదీపం శుద్ధరూపంచ గృహ్యతాం పరమేశ్వరీ ॥
శ్రీ కామేశ్వరిదేవ్యై నమః – సాక్షాత్ దీపం దర్శయామి
ధూపదీపానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి.
(ఉదకమును విడిచిపెట్టవలెను)

**నైవేద్యం :**

ఆర్ద్రాం యః కరిణీం యష్టిం పింగళాం పద్మమాలినీం।
చంద్రాం హిరణ్మయీం లక్ష్మీం జాతవేదో మమావహ ॥

శ్లో॥ శర్కరా మధు సంయుక్త మాజ్యాదైరధ పూరితం।
గృహాణ దుర్గే నైవేద్యం మహిషాసురమర్దినీ ॥

ఓం భూర్భువస్సువః। ఓం తత్సవితు ర్వరేణ్యం। భర్గో దేవస్య ధీమహి। ధియో యో నః ప్రచోదయాత్ ॥ సత్యన్త్వర్తేన పరిషించామి। అమృతమస్తు। అమృతోపస్తరణమసి॥

(సూర్యాస్తమయము తరువాత "ఋతంత్వర్తేన పరిషించామి" అని చెప్పవలెను.)

ఓం ప్రాణాయ స్వాహా। ఓం అపానాయ స్వాహా। ఓం వ్యానాయ స్వాహా। ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ

Sri Maha Kameswari Seva Trust

స్వాహా । మధ్యే మధ్యే పానీయం సమర్పయామి ।
అమృతాపిధానమసి। ఉత్తరాపోశనం సమర్పయామి । హస్తౌ
ప్రక్షాళయామి । పాదౌ ప్రక్షాళయామి । శుద్ధాచమనీయం
సమర్పయామి । శ్రీమత్కామేశ్వరీ దేవ్యై నమః – నైవేద్యం
సమర్పయామి ।

**తాంబూలం :**

తాం మ ఆవహ జాతవేదో లక్ష్మీ మనపగామినీమ్ ।
యస్యాం హిరణ్యం ప్రభూతం గావో దాస్యో–శ్వాన్ విందేయం
పురుషానహమ్॥

శ్లో॥ తాంబూలంచ పరం రమ్యం కర్పూరాది సువాసితమ్ ।
జిహ్వాజాడ్యచ్ఛేద కరం తాంబూలం దేవి గృహ్యతామ్ ॥

శ్రీ కామేశ్వరిదేవ్యై నమః – తాంబూలం సమర్పయామి.

**నీరాజనం :**

యశ్శుచిః ప్రయతో భూత్వాజుహుయదాద్య మన్వహమ్ ।
శ్రియః పంచదశర్చంచ శ్రీకామ స్సతతం జపేత్ ।
సంమ్రాజం చ విరాజం చాభి శ్రీర్యాచనోగృహే ।
లక్ష్మీరాష్ట్ర స్యయాముఖే తయామసగ్ం సృజామసి ॥

శ్రీమత్కామేశ్వరీ దేవ్యై నమః – కర్పూర నీరాజనం సమర్పయామి।
నీరాజనానంతరం శుద్ధాచమనీయం సమర్పయామి ।

## 1. మంగళహారతి : (నీరాజనం)

శ్రీ లలితా శివజ్యోతి సర్వకామదా
శ్రీగిరి నిలయా నిరామయా సర్వమంగళా ॥ శ్రీలలితా॥
జగముల చిరునగవున పరిపాలించే జననీ
అనయము మము కనికరమున కాపాడే జననీ ॥జగముల ॥
మనసే నీవశమై స్మరణే జీవనమై ॥ మనసే ॥
మాయని వరమీయవే, మముబ్రోవవె మంగళనాయకి॥ శ్రీలలితా॥
అందరికన్న చక్కని తల్లికి సూర్యహారతి
అందాలేలే చల్లని తల్లికి చంద్రహారతి ॥ అందరి ॥
రవ్వల తళుకుల కళాజ్యోతుల కర్పూర హారతి
సకల నిగమ వినుత చరణ శాశ్వత మంగళహారతి ॥ శ్రీలలితా॥

## 2. మంగళహారతి : (నీరాజనం)

1. శీతాద్రి శిఖరాన పగడాలుతాపించు ।
మాతల్లి లత్తునకు నీరాజనం ॥ శీతాద్రి ॥
కెంపైన నీరాజనం, భక్తిపెంపైన నీరాజనం ॥
2. యోగీంద్ర హృదయానమ్రోగేటి మా తల్లి ।
బాగైన అందెలకు నీరాజనం ॥ యోగీంద్ర ॥
బంగారు నీరాజనం భక్తిపొంగారు నీరాజనం ॥
3. నెలతాల్పుడెందాన వలపు వీణలుమీటు ।
మాతల్లి గాజులకు నీరాజనం ॥ నెలతాల్పు ॥
రాగాల నీరాజనం, భక్తితాళాల నీరాజనం ॥

Sri Maha Kameswari Seva Trust

4. మనుజాళిహృదయాన తిమిరాలు తొలగించు ।
మాతల్లి నవ్వులకు నీరాజనం ॥ మనుజాళి ॥
ముత్యాల నీరాజనం, భక్తి నృత్యాల నీరాజనం ॥

5. చెక్కిళ్ళ కాంతితో క్రిక్కిరిసి అలరారు
మా తల్లి ముంగరకు నీరాజనం ॥ చెక్కిళ్ళ ॥
రతనాల నీరాజనం, భక్తి జతనాల నీరాజనం ॥

6. పసిబిడ్డలను చేసి ప్రజనెల్లపాలించు
మా తల్లి చూపులకు నీరాజనం ॥ పసిబిడ్డలను ॥
అనురాగ నీరాజనం భక్తికనరాగ నీరాజనం ॥

7. దహరాన కనుపించు ఇనబింబమనిపించు ।
మా తల్లి కుంకుమకు నీరాజనం ॥ దహరాన ॥
నిండైన నీరాజనం, భక్తిమెండైన నీరాజనం ॥

8. తేట పిల్లలవోలె గాలికల్లలనాడు
మా తల్లికురులకు నీరాజనం ॥ తేటిపిల్లల ॥
నీలాలనీరాజనం, భక్తి భావాల నీరాజనం ॥

9. జగదేకమోహిని, సర్వేషుగేహిని
మా తల్లిరూపునకు నీరాజనం ॥ జగదేక ॥
నిలువెత్తునీరాజనం, భక్తి విలువెత్తు నీరాజనం ॥

Sri Maha Kameswari Seva Trust

# మంత్రపుష్పము

ఆనందః కర్దమశ్చైవ చిక్లీత ఇతి విశ్రుతాః ।
ఋషయస్తేత్రయః పుత్రా స్వయం శ్రీదేవి దేవతా ॥ 1
పద్మాసనే పద్మ ఊరు పద్మాక్షి పద్మసంభవే ।
త్వమ్మాం భజస్వ పద్మాక్షి యేన సౌఖ్యం లభామ్యహమ్ ॥ 2
అశ్వదాయిచ గోదాయి ధనదాయి మహాధనే ।
ధనంమే జుషతాం దేవీం సర్వ కామార్థసిద్ధయే ॥ 3
పుత్ర పౌత్రం ధనం ధాన్యం హస్త్యశ్వాజావిగోరథం ।
ప్రజానాం భవసి మాతా ఆయుష్మంతం కరోతుమామ్ ॥ 4
చంద్రాభాం లక్ష్మీమీశానాం సూర్యాభాం శ్రియమీశ్వరీమ్ ।
చంద్ర సూర్యాగ్ని సర్వాభాం శ్రీ మహాలక్ష్మీ ముపాస్మహే॥ 5
ధనమగ్ని ర్ధనంవాయు ర్ధనంసూర్యో ధనంవసుః ।
ధనమింద్రో బృహస్పతి ర్వరుణం ధనమశ్నుతే ॥ 6
వైనతేయ సోమం పిబసోమం పిబతు వృత్రహా ।
సోమంధనస్య సోమినో మహ్యం దధాతు సోమిని ॥ 7
నక్రోధో నచమాత్సర్యం నలోభో నాఽశుభామతిః ।
భవంతికృత పుణ్యానాం భక్తానాం శ్రీసూక్తంజపేత్సదా ॥ 8
వర్షంతు తేవిభావరి దివో అభ్రస్య విద్యుతః ।
రోహంతు సర్వ బీజాన్యవ బ్రహ్మ ద్విషోజహి ॥ 9
పద్మప్రియే పద్మిని పద్మహస్తే పద్మాలయే పద్మదళాయతాక్షి।

విశ్వప్రియే విష్ణుమనోనుకూలే త్వత్పాదపద్మం మయి సన్నిధత్స్వ ॥ 10
యాసా పద్మాసనస్థా విపులకటితటీ పద్మపత్రాయతాక్షీ ।
గంభీరావర్త నాభిస్తనభరణమితా శుభ్ర వస్త్రోత్తరీయా ॥ 11
లక్ష్మిర్దివ్యై ర్గజేంద్రైర్మణిగణఖచితై స్స్నాపితాహేమకుంభై ।
ర్నిత్యం సాపద్మహస్తా మమ వసతుగృహే సర్వమాంగళ్యయుక్తా ॥ 12
లక్ష్మీం క్షీరసముద్రరాజ తనయాం శ్రీరంగ ధామేశ్వరీమ్ ।
దాసీభూత సమస్త దేవవనితాం లోకైక దీపాంకురాం ।
శ్రీమన్మంద కటాక్షలబ్ద విభవద్బ్రహ్మేంద్ర గంగాధరామ్ ।
త్వాం త్రైలోక్య కుటుంబినీం సరసిజాం వందే ముకుందప్రియామ్ ॥ 13
శుద్ధలక్ష్మీ ర్మోక్షలక్ష్మీ ర్జయలక్ష్మీ స్సరస్వతీ ।
శ్రీర్లక్ష్మీ ర్వరలక్ష్మీశ్చ ప్రసన్నామమ సర్వదా ॥ 14
వరాంకుశౌ పాశమభీతి ముద్రాం కరైర్వహంతీం కమలాసనస్థామ్ ।
బాలార్కకోటి ప్రతిభాం త్రినేత్రాం భజేహమంబాం జగదీశ్వరీంతామ్ ॥ 15
సర్వమంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే ।
శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే ॥ 16
మహాదేవ్యైచ విద్మహే విష్ణు పత్న్యైచ ధీమహి ।
తన్నో లక్ష్మీ ప్రచోదయాత్ ॥ 17
కాత్యాయనాయ విద్మహే । కన్యకుమారి ధీమహి ।
తన్నో దుర్గిః ప్రచోదయాత్ ॥ 18
కామేశ్వరీం మహాదేవీం మహాలక్ష్మీం సరస్వతీం త్రిశక్తిరూపిణీం మాతా

Sri Maha Kameswari Seva Trust

ముమాంచండీందుర్గాం నమామ్యహమ్ ॥
శ్రీమహాకామేశ్వరీ దేవతాయై నమః – సువర్ణదివ్య మంత్రపుష్పాన్ సమర్పయామి.
(పువ్వులు దేవిపై వేయవలెను)

**పరిపూర్ణార్పణం :**

శ్రీ కామేశ్వరీదేవ్యై నమః – ఆత్మ ప్రదక్షిణ నమస్కారాన్ సమర్పయామి ॥

( ప్రదక్షిణ చేయవలెను)

యానికాని చపాపాని । జన్మాంతర కృతానిచ ।
తానితానిప్రణస్యంతి । ప్రదక్షిణపదేపదే ॥
పాపోఽహం పాపకర్మాహం పాపాత్మాపాపసంభవః
త్రాహిమాం కృపయాదేవి శరణాగతవత్సల ।
అన్యధాశరణం నాస్తి త్వమేవశరణం మమ
తస్మాత్కారుణ్యాభావేన రక్షరక్షమహేశ్వరి ॥

ఛత్ర చామర గీత నృత్య ఆందోళికా అశ్వారోహణ గజారోహణ సమస్త రాజోపచార దేవోపచారన్ మనసా సమర్పయామి ।
మంత్రహీనం క్రియాహీనం భక్తిహీనం మహేశ్వరీ ।
యత్పూజితం మయాదేవి పరిపూర్ణం తదస్తుతే ॥
(అక్షింతలు, నీళ్ళు తీసుకొని)

Sri Maha Kameswari Seva Trust

అనయా ధ్యానావాహనాది షోడశోపచార పూజయా భగవతీ సర్వాత్మికా శ్రీమహాకామేశ్వరీ దేవతా సుప్రీతో సుప్రసన్నో వరదో భవతు ॥ (ఈ మంత్రం చదువుతూ అక్షతలు, నీటిని కుడి చేతితో వదలిపెట్టవలెను.)

శ్రీ కామేశ్వరీదేవతా ప్రసాదం శిరసాగృహ్ణామి ॥
శ్రీ కామేశ్వరీదేవతా ప్రసాద సిద్ధిరస్తు ॥

ఓం తత్ సత్ । ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః ॥

Sri Mahakameswari Seva Trust

1. **దేవీనామ సహస్రాణి కోటిశస్సంతి కుంభజ ।**
**తేషు ముఖ్యం దశవిధం నామసహస్రముచ్యతే ॥**

(అగస్త్యమునీ! దేవీ సహస్రనామాలు కోట్ల సంఖ్యలో వున్నాయి. కాని వాటిలో పదివిధాలైన సహస్రనామాలే ప్రధానమైనవని చెప్పబడ్డాయి.)

2. **గంగా భవానీ గాయత్రీ కాళీ లక్ష్మీ సరస్వతీ ।**
**రాజరాజేశ్వరీ బాలా శ్యామలా లలితా దశ ॥**

3. **రహస్య నామ సహస్రమిదం శస్తం దశస్వపి ।**
**తస్మాత్సంకీర్తయే నిత్యం కలిదోష నివృత్తయే ॥**

(పైన చెప్పిన పదింటిలోను యీ లలితా సహస్రనామాలు శ్రేష్ఠమైనవి. అందుచేత కలిదోష నివారణ నిమిత్తం వీటిని నిత్యపారాయణ చేయాలి.)

# శ్రీకామేశ్వర్యష్టకం

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం కాలశక్తి స్వరూపిణి ।
కాత్యాయని ! మహాదేవి ! కైటభాసురమర్దని ॥ 1

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం బ్రహ్మవిద్యా స్వరూపిణి ।
కామేశ్వరి ! జగన్మాతః ! సర్వమంగళదాయిని ॥ 2

శ్లో॥ కామేశ్వరి! నమస్తుభ్యం సర్వకామప్రదాయిని ।
కామేశ్వర ముఖాలోక పూర్ణసంతోషశాలిని ॥ 3

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం సచ్చిదానందవిగ్రహే ।
కామేశ్వరి ! నమస్తుభ్యం కామ్యాకామ్యప్రదాయిని ॥ 4

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం సదాశివకుటుంబిని ।
సర్వసంపత్ ప్రదేబాలే కులసంకేతపాలిని ॥ 5

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం కళాకోటి నివాసిని ।
కామేశ్వరప్రియే ! దేవి! కామితార్థప్రదాయిని ॥ 6

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం సర్వలోక నివాసిని ।
సర్వయంత్రాత్మికే ! దేవి ! సర్వమంత్రస్వరూపిణి ॥ 7

శ్లో॥ కామేశ్వరి ! నమస్తుభ్యం కామకోటి నివాసిని ।
కార్యారంభం కరిష్యామి కల్యాణ గుణశాలిని ॥ 8

శ్లో॥ కామేశ్వర్యష్టకం హీదం యః పఠేచ్ఛుద్ధమానసః ।
సయాతి బ్రహ్మణోలోకం యావదాచంద్రతారకం ॥ 9

శ్లో॥ రక్తాంభోధిస్థపోతోల్లసదరుణ సరోజాధిరూఢాకరాబ్జైః ।
పాశంకోదండమిక్షూద్భవమళిగుణమప్యంకుశం పంచబాణాన్ ।
బిభ్రాణాஉసృక్కపాలం త్రిణయన వపుషా పీనవక్షోరుహాఢ్యా
దేవీ బాలార్కపర్ణాభవతు సుఖకరీ ప్రాణశక్తిః పరానః 10

శ్లో॥ మరకతాంగీం మహాలక్ష్మీం సర్వదేవాది పూజితాం ।
పద్మహస్తాం త్రిణయనాం దేవీం కామేశ్వరీం భజే ॥ 11

కామేశ్వరీస్తవం సంపూర్ణం.

Sri Maha Kameswari Seva Trust

1. వేదమయీం నాదమయీం
బిందుమయీం పరపదోద్యదిందుమ యీమ్।
మన్త్రమయీం తన్త్రమయీం
ప్రకృతిమయీం నౌమి విశ్వవికృతిమయీమ్॥

2. విమల పటీ కమల కుటీ పుస్తక రుద్రాక్ష శస్త హస్త పుటీ ।
కామాక్షి ! పక్ష్మలాక్షీ కలిత విపంచీ త్వమేవ వైరించీ ॥

3. కుండలి కుమారి కుటిలే చండి చరాచర సవిత్రి చాముండే।
గుణిని గుహారణి గుహ్యే గురుమూర్తే త్వాం నమామి కామాక్షి॥

4. జయ జయ జగదంబ శివే
జయ జయకామాక్షి జయ జయాద్రి సుతే।
జయ జయ మహేశ దయితే
జయ జయ చిద్గగన కౌముదీధారే ॥

5. వాగీశ్వరీ సహచరీ నియమేన లక్ష్మీ
భ్రూవల్లరీ వశకరీ భువనాని గేహమ్ ।
రూపం త్రిలోక నయనామృత మంబతేషాం
కామాక్షి యేషు తవ వీక్షణ పారతంత్రీ ॥

Sri Maha Kameswari Seva Trust

# శృంగారం ముగ్గు నమూనా




Sri Matha Kameswari Seva Trust

**గాయత్రీ మంత్రం :-**

ఓమ్ సర్వ చైతన్య రూపాంతాం ।ఆద్యాం విద్యాం చ ధీమహి।
బుద్ధిం యానః ప్రచోదయాత్ ॥

**లలితాగాయత్రి :-**

లలితాయైచ విద్మహే । కామేశ్వరై చ ధీమహి ।
తన్నోదేవీ ప్రచోదయాత్ ॥

**శ్రీమణిద్వీప గాయత్రి :-**

శ్రీమణిద్వీపేశాయైచ విద్మహే । శ్రీ చక్రేశ్వర్యైచ ధీమహి ।
తన్నో దేవీ ప్రచోదయాత్ ॥

# శ్రీ కామేశ్వరీ దేవి పాలకోలను పాట

శివశివాదేవరా శివనందినెక్కి। కదిలెనేకైలాసపర్వతమ్ములకు। భారతీ శ్రీ లక్ష్మి పార్వతుల గొలచి పుణ్యతీర్థములాది పొలుపొందు గాను। పుణ్యమునులకు నేపొందుగా మ్రొక్కి పురుషోత్తమునియందు బుద్ధి నేనుంచి । పుణ్యమై యింపొందు పుడమిలోపలను । కామేశ్వరి కల్పమ్ము ఘనముగా జెప్పు ॥

* మనమాడుపాలకొలను । మనమాడిపాడంగా మనకామూ వెలసే మనమాడుపాలకొలను ॥

శుకపికశారికాది పంక్తులతోను । లేచి గంతులవైచు లేళ్ళగమితోను ।
మల్లీచామంతుల మొల్లాలతోను। వెల్లివిరసియున్న విరజాజులతోను। అల్లిబిల్లీగొన్న ద్రాక్షలతోను । ఉల్లాసమును గొలుపు ఊయలలతోను । అరటితోటలతోను పెనవేసుకున్న గండపుతీవల పొదరిళ్ళతోను । కలహంస లున్నట్టి కొలనులతోను । పొలుపొందు పర్ణశాలా పంక్తులతోను । పూజ్యులై పెంపొందు మునుల తోను । వలనొప్పు కాషాయవస్త్రములతోను । చెలగుచుండెడు వేదమంత్రముల తోను। నీలకృష్ణాంజన విభవములతోను। ఆజ్యధారలు గల్గయజ్ఞాలతోను । చెలగుచుండెడినైమిశారణ్యమందు ॥

॥మనమాడుపాలకొలను ॥*

* కొలనుపాటను ఒకరు పాడగా, ఈ పల్లవి వచ్చిన ప్రతిసారి పూజ చేయువారు పాడెదరు.

ఈ కరణిగనైమిశారణ్యమందు కపిల భార్గవ భద్ర కర్ణాట భృగులు । అత్రి వశిష్ట కశ్యప కణ్వ గౌతమ । కౌండిన్య మాండవ్య
విశ్వామిత్ర భారద్వాజ జమదగ్ని । మునులెల్ల
గూడి సమ్ముదితాత్ములగుచు **సత్రయాగము చేయు చుండె** ॥
మనమాడు... ॥

అతికౌతుకముతో సూతుని లోకవిఖ్యాతునిగాంచి అడిగిరి మునులెల్ల, వ్రతములలోనెల్ల సువ్రతము నగుచు।
ధన కనక వస్తు వాహన సంపదలను పుత్రపౌత్రాది వంశాభివృద్ధియును । సర్వకామితములను సర్వశుభములను గలుగజేసే పుణ్యకథ యెద్దియనిన,కలికల్మషం బెల్లకరగి పోవగను । జెప్పుమన్నను సూతు డప్పుడు బలికె । వినుడు యో మునులారా వీనులలరగను । వినిపించెదను మీకు విస్తారముగను । సర్వజనులకునెల్లసౌఖ్యంబుగాను । సర్వమంగళ సమ్మతముగను పూర్వయుగముల యందు పూజితంబైన పార్వతి కథలెల్ల బ్రణుతి కెక్కగను । బ్రహ్మనారదులసంవాదమేగలదు ।బ్రహ్మలకు హితవైన ఇతిహాస మొక్కటి ॥

॥ మనమాడు ... ॥

నిత్యమైవెలుగొందు సత్యలోకమున । ముత్యాల గద్దియను ముదముతో నుండి। వాణితో పలుమాఱు వాక్రుచ్చు చుండె। వీణాగానము చేయుచు వేడుకొనుచుండ । సనకాదిమును లెల్ల సన్నుతింపగను । నారదుడు తండ్రిని భక్తితో కోరె । సర్వమంగళపూజ వివరింపమనిన । నారదుని విద్యా విశారదుని

Sri Maha Kameswari Seva Trust

గాంచి। పరమరహస్యమైబరగు ఈ కథను విరివిగజెప్పెదవిను మనుచు పలికె ॥ ॥ మనమాడు...॥

దేవియు దేవరశివనందినెక్కి దివ్యమైన యట్టి దేవమార్గమున దివ్యమై పెంపొందు రత్నములతోను । నక్షత్ర పర్యంత శిఖరముల తోను । దివ్యమైన యక్ష కిన్నరులతోను । ంగ కన్యల దివ్య నాట్యములతోను । సొగసైన సురపొన్న పంక్తులతోను । బెదరి పరుగిడు లేళ్ళ గుంపులతోను శుభంకరమైన దవ సుదతులతోను । ముదముతో విహరించు మునివరులతోను । నమళ్ళతో గూడు మామిళ్ళతోను । రామనామము బల్కు రాచిల్కలతోను । చంప కాశోక పున్నాగములతోను । విలసిల్లు విరజాజి మొగ్గలతోను । లలిమీఱు తామరకొలనులతోను । నిండైన నవరత్న మార్గములతోను । వలనొప్పు ఉద్యాన వనములతోను । నిర్మలమైన హర్మ్యములతోను ।
చెలగుచుండిన కులాచల రాజ మనుచు । కదిలేరే ఘనమైన కైలాసమునకు ।

॥ మనమాడు... ॥

అంతట నా కైలాసాగిరి పైకి జేరి, హర్మ్య మధ్యము నందు నను వొప్పుగాను । తామరపూల సౌరభముతోను, తనివి నొందించు సొంపైన సరస్సులతోను । వాక్రుచ్చు కలహంస వితతితోను । ంకేందు ముఖులతో రంజిల్లుచున్న । మహితమౌ నవరత్న మంటపమునకు। మహాదేవి శివునితో మరివేగ వచ్చి మణిమయ సింహాసన మధిరోహించె । ప్రమథాదులును చేరి

ప్రార్థింపుచునుండ। వరదుందుభులను వాయింపుచు నుండ। రంభ యూర్వశి నాట్యమాడుచు నుండ। జంభారి స్తోత్రములు సలుపుచు నుండ । జయజయ ధ్వనులతో చెలగుచు నుండ । రయమున వింజామరలు వీచుచు నుండ। అంతట దేవికిదాహమ్ము గాగ। తన చేతి శూలాన త్రవ్వెను కొలను । పాతాళ గంగను పైకి రావించే ।

॥ మనమాడు... ॥

ముత్యంపు కొలనాయె శ్రీపర్వతాన, ముత్యంపు చాయలదె కొలను ఉదకమ్ము । వజ్రంపు కొలనాయె శ్రీపర్వతాన, వజ్రంపు చాయలదె కొలను ఉదకమ్ము I నీలంపు కొలనాయె శ్రీపర్వతాన, నీలంపు చాయలదె కొలను ఉదకమ్ము I పగడంపు కొలనాయె శ్రీపర్వతాన, పగడంపు చాయలదె కొలను ఉదకమ్ము I రత్నంపు కొలనాయె శ్రీపర్వతాన, రత్నంపు చాయలదె కొలను ఉదకమ్ము I కస్తూరి కొలనాయె శ్రీపర్వతాన, కస్తూరి చాయలదెకొలను ఉదకమ్ము। గంధంపు కొలనాయె శ్రీపర్వతాన, గంధంపు చాయలదె కొలను ఉదకమ్ము ।

॥ మనమాడు... ॥

ముంచి ఆరగించెమూడుదోసెళ్ళూ, ముంచకారగించెమూడు దోసెళ్ళూ। ఎంచి ఆరగించె ఏడు దోసెళ్ళూ, ఎంచ కారగించె ఏడు దోసెళ్ళూ । ఏడును మూడును, పది గర్భంబులాయె ఒక్కక్క గర్భము తొమ్మిది ఘడియలు ।

గౌరమ్మ కడుమెచ్చి, కరుణ వేల్పుల నడుగ।

చిత్రవేషము దాల్చి శ్రీదేవి యపుడూ ఎరుకతయై తాజెప్పె యెలమితో ఎరుకా। సిరిలచ్చి మీయిళ్ళా చేరనున్నాదీ । సింగార ముగ్గులూ కోరుతున్నాదీ। మాలచ్చి మీయిళ్ళా మసల నున్నాదీ, మాణిక్యాల

/

ముగ్గులే కోరుతున్నాదీ। శివలక్ష్మి మీయిళ్ళా వెలయనున్నాదీ । చిత్రంపు ముగ్గులూ కోరుతున్నాది। ఆదిలక్ష్మి మీ యిళ్ళా ఆడనున్నాదీ, అక్క లేడుగురుతోడ నాటలాడనున్నాదీ। కామమ్మ మీయిళ్ళ కలుగనున్నాదీ కడతమ్ము లిద్దరితో కలసి వర్ధిలూ॥ మనమాడు... ॥ పాదాల పుట్టింది అసికాంబిక తాను। అసికాంబిక తాగోరె సైకత।

ంంగమ్మో । చిరితొడల పుట్టింది చీర్వాణి తాను। చీర్వాణి తాగోరె చిత్రంపు ముగ్గూ । పెందొడల పుట్టెనే పేర్వాణి తాను। పేర్వాణి తాగోరె పెద్ద రంగమ్మో । చనుగవను పుట్టింది జక్కులాంబతాను। జక్కులాంబతాగోరె మృదుంరగమ్మ । వెన్నునా పుట్టిందెయెన్నికాంబిక తాను। యెన్నికాంబిక తాగోరె ఎర్ర బాణమ్ము । ముక్కునా పుట్టింది ముగ్గయు (ముద్దరాలు) తాను। ముగ్గయు తాగోరె ముత్యాలముగ్గు । కొప్పునా పుట్టిందె కొండవాణిక తాను। కొండవాణిక తాగోరె గొప్ప రంగమ్ము । కన్నుల పుట్టింది కలికి కామమ్మ (కామేశ్వరి)। కామమ్మ తాగోరె కనకాంబరాలు। వీపున పుట్టెను వీరేశ్వరుడు (వీరన్న / వీరభద్రుడు) తాను। వీరేశ్వరుడు తాగోరె వింజామరాలు। బొడ్డునా పుట్టెనె పోతేశ్వరుడు (పోతన్న / పోతరాజు) తాను। పోతేశ్వరుడు తాగోరె హ్రస్వ రంగమ్ము । ఏడుగురు అక్కలు యెలమితో చెలులూ ఎంతో మోదముతో తమ్ము లిద్దరునూ । ప్రేమతో నానాట పెరుగుచుండగా కామేశ్వరి అందరిలో కలికి తా మెరిసె ।

॥ మనమాడు... ॥

మునుపు మూడోనాడు మునిర్ఝాము రాత్రి పుట్టుచూ అక్కలు తేజస్విలైరి

Sri Matha Kameswari Seva Trust

। పుట్టుచూ అక్కలు సొమ్ములడిగేరు । తమకు జన్మించిన నలనాక్షులారా మీకేమి కొదవ మేముండగాను దేవియు దేవరా ముదముతో ఎండుగా ఇచ్చిరీ సొమ్ములు ।

( లీలాడోలోత్సవము – వసంతోత్సవము ) ॥ మనమాడు... ॥

హరిబ్రహ్మాది దేవతలు ఆ వనజాక్షు లందరకు ఆనందవాసి తీరాన డోలోత్సవంబు కడు వైభవమ్ముగా జరిపించిరీ। సురలు నరులు పరమాద్భుతంబని శ్లాఘించిరి మనసు రంజిల్లా ॥

దేవకాంతలంతహరిద్రా లేపనాదులూ అంబికా అంగనలకూ ముదముతో పూసిఅభ్యంగన స్నాన మాచరింపజేయ, ఆ నలినాక్షు లంతా జలక్రీడలాడిరీ ఆనందవాపినీ । కొమ్ము పిచికారీలు సుగంధ పుష్ప సౌరభమ్ముతో వసంతోత్సవ మాచరించిరీ ఆనందహేళి ।

॥ మనమాడు... ॥

(సర్వలోక జగదీశ్వరియై కామేశ్వరి కులదేవతగా అనుగ్రహింపబడుట)

ఆ సమయాన కామేశ్వరి చరచరా సమీప వటవృక్షా న్నధిరోహించి అక్కలను, కాశీ కాంచీ గయా రామేశ్వరాది స్థానకాల తీర్థదేవతల రావించె । లోక సంరక్షణాభిలాషియై మాతాపితల గోరె సర్వలోకపాలకత్వమ్ము । బహు సంతసించిన ఉమామహేశ్వరులూ, కామేశ్వరికి త్రిశక్తులను దుహితవాత్సల్యాన ప్రసాదించి, మానవుల కోర్కెలను సిద్ధింపజేయు కులేశ్వరినిగ అనుగ్రహించిరీ । ఆమెతో పాటుగా అక్కలు తమ్ముళ్ళు ఘన వైభవముగ పూజ లందగలరని ఈశుండు వరదాన మొసగె ।అంతట జయజయ ధ్వానంబుల దేవదుందుభువులుమ్రోగశివాజ్ఞఇలలోన వర్ధిల్లే ।

*లీలాడోలోత్సవము - వసంతోత్సవము , ఈ రెండూను కామేశ్వరి వ్రత కథ అను 136 పేజీ 137 పేజీల నుండి చూచి వ్రాసేరు.

Sri Maha Kameswari Seva Trust

శక్తిత్రయ సమన్వితయై మహాకామేశ్వరి భక్తాభీష్టప్రదాయినిగా కీర్తింపబడుచూ మానవులచే **కులదేవతగా** రాధింపబడుచునుండె

॥ మనమాడు... ॥

వనము కోవెల గూసె వాసంతమొదవెవలరాచక్కలూ వాదు లాడుచునూ । కొలవవలె కామేశ్వరిని కొలను ఏర్పరచి, పెట్టవలె కామేశికి చిత్రంపు చిరి పట్లుచీర , మనము గొల్చుదాము మహిమ ఎలయగను, ముందు గొల్చుదాము ముదమొప్పగాను । అని పల్కి శ్రీలక్ష్మి అక్కలూ శృంగారవతులూ । కైలాసగిరికి మును తూర్పు భాగాన, శ్రీపుర పట్టణానికి వచ్చి రందరునూ । అట నిర్మించె శివాజ్ఞ నెరిగి బ్రహ్మ, దివ్యమైన అమృతంపు కొలను, త్రిశక్తి సంయుతజగదీశ్వరి కామేశ్వరి వినోదార్థంబూ । ఆ రమణీయమైన కొలను గాంచి మురిసిరీ రమణులక్కల్లు మురిపెంబు గాను॥

॥ మనమాడు... ॥

ఆ కోణ మధ్యమున అమరెనా కొలను, పూజింపనిరువైన పుణ్యంపు కొలను । అంచు నిర్మలమైన ఆ బ్రహ్మకొలనూ అమరంగవెలసెను అమరులు కొలువ । వెండిఊయలతో వెలిసెనా కొలను, పసిడి ఊయలలతో ప్రబలెనా కొలను । వజ్రంపు టుయ్యాలలతో నొనరెనా కొలను, రత్నంపు టూయలతో రంజిల్లుకొలను । పచ్చలుయ్యాలలతో ప్రభలున్న కొలను, మంచి ముత్యములతో మహిమొప్పు కొలను । అరటినీడల దాకఅమరెనా కొలను, దబ్బనీడల దాకడాసెనా కొలను। పనసనీడల దాకప్రవహించెకొలను, పోకబోదెల తోటిపొసగిందీ కొలను । చందనా వృక్షముల చల్లనిదీ కొలను, వటపత్రముల ఛాయ

Sri Maha Kameswari Seva Trust

వెలిసెనా కొలను ।

హంసలు విహరించు అందమైనా కొలను, చిలుకలు చెలరేగి ఆడేటికొలను। నెమళ్ళు నాట్యము చేయు రమ్యమైనా కొలను, తుమ్మెదల ఝుంకారాలతో తులతూగు కొలను। చక్రవాకములతో చెన్నొందు కొలను, రత్నాల తాబేళ్ళు రంజిల్లుకొలను । నీటివాయసములతో నిండైన కొలను, తామరపువ్వులు తరచుగనున్న కొలను । పూలతోటలతోటి అమరింది కొలను, అందమైన పువ్వులతో అలరారు కొలను। ముత్తెంపు ఈ కొలను మునుల కావాసంబు। శ్రీగంధ మీ కొలను చక్కంగనింపి పన్నీటియీా కొలను పచ్చంగజేసి। దీవించు కొలనిదీ పాలించు కొలనూ, పన్నెండు కాల్వలా పారునీ కొలను । ఊరుపేరే మన్న శ్రీగంధిపురమూ, చెరువు పేరేమన్న కలువల్లచెఱువు। నీళ్ళ పేరేమన్నా కనకోదకాలు, గట్టుపేరేమన్న ముత్యాల గట్టు। పొగడరమ్మా ఈ కొలను పచ్చన్ని ధాతు, ముత్యంపు ఈ కొలను మోహంపు ధాతు। మనమాడు యీాకొలను మనసుంరజిల్లా। ॥ మనమాడు... ॥

దేవియు దేవరా కొలువంగరారె, విఘ్నేశనాగేశకొలువంగరండి। శ్రీదేవి భూదేవి విష్ణులూ కొలువంగరారె, వాణీశకోణీశకొలువంగ రండి । ముక్కోటి దేవతలు కొలువంగరారె మునియోగులందరు కొలువంగ రండి । సూర్యచంద్రులు మీరు కొలవగారారె, అష్టదిక్పాలకులూ మీరు కొలువంగరండి। గోవర్ధన గిరిని గొడుగుగా పట్టిన గోపాలకృష్ణుడా కొలువంగరమ్మీ। వలరాచఅక్కల్లుకొలనాడ రండి, వీరన్న పోతన్న కొలవంగ రండి ॥। మనమాడు... ॥

Sri Maha Kameswari Seva Trust

చిట్టిచిట్టి ముత్యాల కుంచెచేపట్టి , చీర్వాణికొలనాడ వేంచేయవమ్మా। పెద్దపెద్ద ముత్యాల కుంచె చేపట్టి ,పేర్వాణి కొలనాడా వేంచేయవమ్మా । జాజి మొగ్గల కుంచెచేపట్టి , జక్కులాంబ కొలనాడవేంచేయవమ్మా । ఎరుపు ధాతువు కుంచె చేపట్టి , ఎన్నికాంబ కొలనాడవేంచేయవమ్మా । ముదమొప్పు ముత్యాల కుంచెచేపట్టి , ముద్దరాల కొలనాడా వేంచేయవమ్మా। అనేక ముక్తముల కుంచెచేపట్లి , అసికాంబికకొలనాడవేంచేయవమ్మా।

కోరి పగడంపు కుంచెచేతనేబట్లి , కొండవేణికొలనాడవేంచేయవమ్మా।

కొలిచినవారికికొంగుబంగారమై, కామేశ్వరి కొలనాడవేం చేయవమ్మా । ॥ మనమాడు... ॥

(స్థానకాల తీర్థ దేవతలకు ఆహ్వానము)

గంగాపూ స్థానకాన నెలకొన్నట్టి విశాలాక్షి కాము కొలనాడ రమ్మా।
గయాపూ స్థానకాన నెలకొన్నట్టి మాంగల్యగౌరీ కాము కొలనాడరమ్మా।
ప్రయాగా స్థానకాన నెలకొన్నట్లి మాధవేశీ కాము కొలనాడ రమ్మా ।
కాంచీపురా స్థానకాన నెలకొన్నట్లి కామాక్షి కాము కొలనాడ రమ్మా ।
క్రౌంచాపురా స్థానకాన నెలకొన్నట్టి చాముండీకాము కొలనాడంమ్మా ।
ఉజ్జయినీ స్థానకాన నెలకొన్నట్టి మహంకాళీ కాము కొలనాడరమ్మా ।
హరిక్షేత్రస్థానకాన నెలకొన్నట్టి కామరూపీకాము కొలనాడంమ్మా ।
కాశ్మీరపురస్థానకాన నెలకొన్నట్టి మహావిద్యా కాము కొలనాడంమ్మా।
కరవీరపురస్థానకాన నెలకొన్నట్టి మహాలక్ష్మి కాము కొలనాడ రమ్మా।
లంకాయా స్థానకాన నెలకొన్నట్టి శాంకరీ కాము కొలనాడ రమ్మా ।

Sri Maha Kameswari Seva Trust

ప్రద్యుమ్న స్థానకాన నెలకొన్నట్టి శృంఖలా కాము కొలనాడ రమ్మా ।
జ్వాలాయా స్థానకాన నెలకొన్నట్టి వైష్ణవీ కాము కొలనాడ రమ్మా ।
వాహుగ్రామ స్థానకాన నెలకొన్నట్టి భవానీ కాము కొలనాడ రమ్మా ।
ఓఢ్రదేశ స్థానకాన నెలకొన్నట్టి గిరిజా కాము కొలనాడ రమ్మా ।
శ్రీశైల స్థానకాన నెలకొన్నట్టి భ్రమరాంబా కాము కొలనాడంమ్మా।
ద్రాక్షావటీస్థానకాన నెలకొన్నట్టి మాణిక్యాంబా కాము కొలనాడంమ్మా ।

అలంపురా స్థానకాన నెలకొన్నట్టి జోగులాంబా కాము కొలనాడంమ్మా ।
పీఠికాపురా స్థానకాన నెలకొన్నట్టి పురుహూతీ కాము కొలనాడంమ్మా
రామేశ్వరస్థానకాన నెలకొన్నట్టి రామలింగేశ్వరీ కాము కొలనాడరమ్మా ।
ఇంద్రకీలాద్రి స్థానకాన నెలకొన్నట్టి కనకదుర్గాకాము కొలనాడరమ్మా ।
కేశనకుర్రూ స్థానకాన నెలకొన్నట్టి మూలకామేశ్వరి కాము కొలనాడంమ్మా।
* చౌదంతివలసా స్థానకాన నెలకొన్నటట్టిూగుటుయ్యాల కాము కొలనాడమ్మా ।

(జలక్రీడలాడు కొలను గట్టున గల నలుదిశల తలుపులను వేయుట) అందరి అక్కలలో అతి చిన్న తమ్ముడు పోతన్న తావచ్చి పొందుగా ఎసె ।ముత్యాల ఆ గడియ ముదముతో వేసె వజ్రాల ఆగడియ వడివడిగ వేసె ।కెంపులా ఆ గడియ కుదురుగవేసె పచ్చలా ఆ గడియ పదిలముగవేసె। ॥ మనమాడు... ॥

(* వేరొకచోట కులదేవతను కొలుచుకొనేవారు ఈ క్రింది చరణమును పాడుకోవలెను.)
ఈవూరు సాన్ధకాన నెలకొన్నట్టి ఇలవేల్పు కామేశ్వరీ కొలనాడరమ్మ

Sri Maha Kameswari Seva Trust

(అక్కలు, పుణ్య నదులు, తీర్థ దేవతా శక్తులు జలక్రీడలు సలుపుట)
కొట్టు పసుపు ఓచేత కుంకుమ ఓచేత వెళ్ళిరే అక్కల్లు కొలను ఆడంగా। కట్టుకొన్న చీరలు గట్టునపెట్టి మేలైన పుట్టములు మేలుమేలని ధరించి ।పుణ్యనదీ తీర్థదేవతలు,అక్కలు కామేశ్వరితో జలక్రీడలాడిరీ । పసుపు పన్నీరు పరిమళ గంధ పుష్పములు పడతు లొకరిపైనొకరు జల్లుకుంటూ । ఎలమి మీరగఈదులాడుచు వాదులాడుచు మునుగుచు తేలుచు
జలములు చిమ్ముచు హస్యములాడుచు పరిహాసము చేయుచు, పూబంతులాడుచు పులకించిరి పూబోణులూ । ఆనందవాపి జలముల ఆనందాతిశయమున జలక్రీడలాడిరి నవ్వులు పువ్వులై వెల్లి విరియా । కొలను గట్టునెక్కి కోమలులంతా పట్టుపుట్టములు దాల్చి పరిమళపుష్పములు కొప్పులో ముడిచి
అలంకరించుకొనినంత, ఆ చిన్న తమ్ముడు ఆనందముగా నలుదిశల తలుపు గడియలు తీసె పోతన్న । ॥ మనమాడు..॥

(అక్కలు ముత్తైదువలను అర్చించు విధము)

చాకింటి మడతల్లు చక్కంగ పరచి అక్కలను ముత్తైదువలను ఆసీనులను చేసి । పాదాలు పచ్చంగపసుపుల్లురాసిపరిమళకుంకుమ పారాణిబెట్టి । చెక్కిళ్ళ చేతుల చందనంబలది శక్తికొలది వస్త్ర దక్షిణ తాంబూలాల నిచ్చి ।చలిమిడివడపప్పు సమముగా నొసగి , పండ్లు పానకముల ఘనముగా నిచ్చి, అక్కలు ముత్తైదువలకు భక్తితో నమస్కరించి వారి ఆశీస్సులందిరీ । ॥
మనమాడు.. ॥

బంగారు కలశాన పరిమళమద్ది, పసుపు కుంకుమ తీరుగా

దిద్ది, బంగారు కలశలో పానకంబు పోసి,
పట్టుచీరపైనొప్పుగప్పి, త్రిదళపద్మ మధ్యముగతండుల మంటపముపై
కలశస్థాపన చేసి, తమలపాకుపైశ్రీగంధఫ ంద్దిఆపైన కామమ్మ నుంచి,
షోడశోపచారముల కల్పవిధిని, కుంకు మాక్షతలు మల్లెలు,
మందారాలు, తామరతంగేడాది పరిమళపుష్పాలతో ఈ కాము
పూజించి, పూర్ణముగనుపచారములు గావించి, గుగ్గిల ధూపమ్ము
వేసి, పరివారసహితముగకామేశి పూజించెదరు కడు భక్తిశ్రద్ధలా॥
చలిమిడివడపప్పు పాయసమాది భక్షభోజ్యములు నివేదించి మంగళ
నీరాజనాల నొసగి కరుణతో మమ్ము కాపాడిరక్షింపవేడుకొనుచు
ముదముతో కులదేవతార్చన గావింతురు మహినీ ॥

॥ మనమాడు.. ॥

బంగారు పళ్ళెములో ఆవుపాలు పోసి బంగారు కడియమ్ము
పాలలోవేసి ।వీరింటిఅక్కల్లుకొలనాడరండీవారింటిపేరంటాళ్ళు
కొలవంగరారె ।వీరింటిదేవతలు కొలనాడరండీవీరింటికామమ్మ
కొలనాడరమ్మా యనుచు కామేశీపాట ముదముతో పాడెదరూ ।
**అతి భక్తి శ్రద్ధలతోను** ।　　　　॥ మనమాడు.॥

(సంతసించిన అక్కలు ఆశీర్వదించు విధము)

కొలనాడిఅక్కలు ఏమి కోరేరు ఏటేట పెళ్ళిళ్ళు కలుగా కోరేరూ ।
కొలనాడిఅక్కలు ఏమి కోరేరు పుత్రపుత్రికలు కలుగా కోరేరూ ।
కొలనాడిఅక్కలు ఏమి కోరేరు దినదినము శుభము కలుగా కోరేరూ।
కొలనాడిఅక్కలు ఏమి కోరేరు పాడిపంటలూ కలుగా కోరేరూ ।
కొలనాడిఅక్కలు ఏమి కోరేరు వ సుపు కుంకుమలూ కలుగా కోరేరూ ।
కొలనాడిఅక్కలు ఏమి కోరేరు ఏటేటా రంగములూ కలుగా
కోరేరూ । కొలనాడిఅక్కలు ఏమి కోరేరు చలిమిడివడపప్పు

కలుగా కోరేరూ । కొలనాడిఅక్కలు ఏమి కోరేరు పండ్లు పానకములూ కలుగా కోరేరు । కొలనాడిఅక్కలు ఏమి కోరేరు చీరలూ రవికలూ యివ్వ కోరేరు । కొలనాడిఅక్కలు ఏమి కోరేరు దక్షిణ తాంబూలాలు యివ్వ కోరేరూ । ॥ మనమాడు.. ॥

## (ఉద్వాసన – ఫలశృతి)

ఎత్త రమ్మా ఈ కొలను ఏడువేలు చేయు, దించరమ్మా ఈ కొలను దీర్ఘాయువు గాను । పట్టారమ్మా ఈ కొలను పదివేలు చేయు, దించరమ్మా ఈ కొలను దీర్ఘాయువు గాను । ముట్టరమ్మా ఈ కొలను మూడువేలు చేయు, దించరమ్మా ఈ కొలను దీర్ఘాయువు గాను। పాడరమ్మా ఈ కొలను పదివేలు చేయు విన రమ్మా ఈ కొలను వేనవేలు చేయు । కొలువ రమ్మా ఈ కొలను కోటివేలు చేయు, చూడరమ్మా ఈ కొలను కనువిందుగాను ।

ఈ కరణిగా కామేశ్వరీ పూజ చేసిన కులదైవమిచ్చు ఆయురారోగ్యంబులు । పుత్రపౌత్రుల నిచ్చు ధనధాన్యముల నిచ్చు । ఇహపరసుఖముల పదిలముగా నిచ్చు। సమస్త మనోరథములు సర్వకార్యములు సిద్ధించు నని బ్రహ్మ నారదునితో ఈరీతి చెప్పెనని సూతుండు మునులతో పలికె నైమిశారణ్య మందు ।

ఈ కొలను కొలిచిన కర్తాపేరేమి? కర్తాపేరు ..... * కల్ప వృక్షమూ.

ఈ కొలనుగొలిచిన అతివ పేరేమి? అతివపేరు ..... * అమరనైదువా ।

మనమాడు పాలకొలను మనమాడిపాడంగా మనకాము మన ఇంట వెలసె మనమెత్తిదించంగా మనకాము వెలిసే మనయింటికొలువై ।। మనమాడు...॥

(* ఇచ్చట కొలువు నిర్వర్తించు దంపతులు వారి యొక్క వారి పిల్లల యొక్క పేర్లు చెప్పెదరు)

# శ్రీకామేశ్వరీ వ్రత కథ

(శ్రీ శక్తి పురాణాంతర్గతము)

**నారద ఉవాచ :**

శ్లో ॥ సర్వ సంపత్కరం నృణాం సర్వా భీష్ట ప్రదాయకం ।
రహస్యం సర్వపాపఘ్నం పుణ్యం కలియుగేపివా ।
సురూపత్వంచ సౌభాగ్యం సౌఖ్యమాయుః ప్రవర్ధనం ।
ధనధాన్య సమృద్ధిశ్చ సుపుత్ర, త్వమవంధ్యతాం,పుత్రపౌత్ర
సమృద్ధిశ్చ సుహృద్భ్రాతుర్వి వర్ధనం, కులవృద్ధిమరోగత్వం
సన్మానం సర్వబంధుభిః యత్రయేన భవేధేతద్వ్రతం బ్రూహిపితామహః ॥

**తాత్పర్యము :**

పూర్వమొకప్పుడు నారదుడు సత్యలోకమున కరిగి నచ్చట తన తండ్రి యగు బ్రహ్మతో నిట్లనియెను. "ఓ తండ్రీ, చతురాననా! సమస్త సంపదలను ఇచ్చునట్టియు, సర్వ మనోరథములను చేకూర్చు నట్టియు, సర్వపాపములను పోగొట్టు నట్టిదియు, కలియుగమున కూడ పుణ్యప్రద మయి నట్టిదియు, మంచి రూపమును, సౌభాగ్యమును, ఆయువును వృద్ధి పొందించు నట్టిదియును, ధనధాన్య సమృద్ధిని, వంధ్యాత్వమును పోగొట్టి సత్సంతాన మును ప్రసాదించు నట్టిదియు, పుత్రపౌత్రాభి వృద్ధిని, మిత్రులను, సోదరులను వృద్ధి పొందించు నట్టిదియును, బంధు మర్యాదను ప్రసాదించు నట్టిదియును, నగు మంచి వ్రతము నొకదానిని నాకు తెలిపి సంతోషపెట్ట వలసినదని కోరెను.

Sri ManaKameswari Seva Trust

**బ్రహ్మోవాచః :**

శ్లో ॥ అస్తి వ్రతం మహాభాగ కామేశ్వర్యాః ప్రపూజనం ।
సర్వసంపత్కరం శ్రేష్ఠమభిలాభీష్టసిద్ధిదం ॥

**తాత్పర్యము :**

ఓ నారదా! వినుము । కామేశ్వరీ వ్రతమను నొక మహావ్రతము కలదు. దాని వలన మానవుల సమస్త మనోరథములు సిద్ధించును. సర్వైశ్వర్యములును కల్గును.

**నారద ఉవాచ :**

శ్లో॥ కామేశీ నామ సా దేవీ యాదృశీ భువనేశ్వరీ?
బ్రహ్మాణీ వాథ సావిత్రీ? గాయత్రీవా రమాథవా?
భవానీవాథవేంద్రాణీ? లోకనాథ నమోఽస్తుతే ।
జన్మకర్మ ప్రభావాది తస్యాఃస్సర్వం పదప్రభో ॥

**తాత్పర్యము :**

"ఓ తండ్రీ ! ఆ కామేశ్వరి యను దేవి యెవరు? సరస్వతియా, సావిత్రియా లేక గాయత్రియా, లక్ష్మీదేవియా, భవానీ, ఇంద్రాణి మున్నగు దేవతలలో ఆమె ఎవరో, ఆమె పుట్టుక యెచటనో ఆమె చరితము నెరిగింపుము."

**బ్రహ్మోవాచ :**

శ్లో॥ కామేశ్యాశ్చరితం పుణ్యం రహస్య మతిదుర్లభమ్ ।
మయా సంక్షేపతః ప్రోక్తంసావధాన మనాఃశృణు ।
ఇత్యుక్త్వా తాం సమస్కృత్వా కథాంవక్తుం ప్రచక్రమే ॥

**తాత్పర్యము :**

"ఓ నారదా! శ్రీ కామేశ్వరీదేవి చరితము పుణ్యప్రదము. అతి రహస్యము. అతి దుర్లభము. దానిని నీకు సంక్షేపించి దెల్పెదను గాన సావధాన మనస్కుడవై విను" మని పలికి ఇట్లు చెప్పదొడంగెను.

**శ్రీకామేశ్వరీ కథా**

శ్లో॥ కైలాసశిఖరే రమ్యే సర్వదేవర్షి సేవితే । ద్రుమైర్నిత్య ఫలైశ్చాపి శోభితే రమ్యదర్శనే । కల్ప నీ పామ్ర మాలూర వటాది ద్రుమ సంయుతే। తాత్వికై ర్మూర్తిమద్భిశ్చయోగై స్సిద్ధైర్యోగిభిరేవచ । నిత్యముక్తై శ్చారణ్యైశ్చ శాంభవై ర్నిత్యసేవితే । సమాగతా పితుర్గేహా త్పిపాసార్తానుగామినీ । సర్వజ్ఞం స్వసమీపస్థం నమస్కృత్వా సభక్తికం ॥ ఉమాలోకహితార్థాయ పప్రశ్చ వినయాన్వితా ।

**తాత్పర్యము :**

పూర్వకాలమున రమ్యమగునట్టిదియు, దేవతలచే ఋషులచే సేవించబడు చుండునట్టిదియు, నిత్య ఫల పుష్ప యుక్తమగు వృక్షములచే వ్యాపించబడి నట్టిదియు, మనోహరమగు కల్ప వృక్షముల చేతను, కడిమి, మామిడి, వెలగ, మఱ్ఱి మున్నగు వృక్షములచే రమ్యమై నట్టిదియు, తత్త్వ వేత్తలచేతను మూర్తీభవించిన యోగులతోను, సిద్ధులతోను జీవన్ముక్తు లగు మహర్షులతోను, శివభక్తులతోను నిండి యున్నకైలాస శిఖరమందు పితృ గృహమగు హిమాలయముల నుండి అపుడే వచ్చిన పార్వతీదేవి, దప్పికతో కూడుకున్నదై సర్వజ్ఞుడును, తన సహచరుడును యగు సమీపము నందే యున్న తన భర్తయగు ఈశ్వరుని లోకహితార్థమై భక్తితో వినయ పూర్వకముగా ఇట్లు ప్రార్థించెను.

**ఉమోవాచ :**

శ్లో ॥ చంద్రశేఖర ! లోకేశ ! భూతానుగ్రహకారక ! జలమానయ మే శీఘ్రం పిపాసా బాధతే హిమామ్ । ఇతి విజ్ఞాపితే గౌర్యా శివః శూలేన తత్రవై । ఆనందవాపీ మకరోదమృతాబ్ధి సమామ్ శుభామ్ । లోకమాతా పపౌ క్షీరం దశవారం దశాంజలీః । దశగర్భా బభూవు స్తద్దశాంజలి మితం పయః । ఏకైకస్యాపి గర్భస్య ఘటీ నవక మంతరమ్ ॥

**తాత్పర్యము :**

ఓ చంద్రశేఖరా, విశ్వేశ్వరా! సమస్త భూతములను అనుగ్రహించే వాడా! నాకు మిక్కిలి దాహమగు చున్నది. కాన త్వరితముగా జలమును గొని రమ్ము- అని పార్వతిచే ఆజ్ఞాపించబడిన శివుడు తన త్రిశూలముచే అచటనే త్రవ్వి ఆనందవాపిని చేసెను. అమృతమువంటి జలము గల ఆ బావిలోని జలమును పదిదోసిళ్ళు పదిసార్లు ఆ పార్వతి త్రాగెను. అందు వలన ఆమెకు పది గర్భములు కలిగెను. ఒక్కొక్క గర్భమునకు తొమ్మిది ఘడియలు వ్యవధానము కలిగి యుండెను.

## తోబుట్టువులతో సహా శ్రీకామేశ్వరీ ఆవిర్భావము

**శివోవాచ :**

శ్లో ॥ అంబికాయా స్సముద్భూతా పాదాభ్యామశికాంబికా । చీర్వాణీ చోరు కాండాగ్రే । పేర్వాణి చోరుమూలయోః । జక్కులాంబాతు కుచయోః । పృష్టాంతేయెన్ని కాంబికా । నాసికాయాంతు ముగ్ధా । భూర్ధమ్మిల్లే కొండవాణికా । కామేశీ నేత్రయోర్జాతా నాభౌ పోతేశ్వరః

పుమాన్। వీరేశ్వరఃపృష్టమూలే సంజాతాః పృథివీతలే। తత్ర కామేశ్వరీ ముఖ్యాసైవ లక్ష్మీ శ్శివాపిసా । సాహి వాగ్దేవతా మాయా సాహి సర్వేశ్వరీ సుతా ।

**తాత్పర్యము :**

అపుడు ఆ పార్వతి పాదముల నుండి అసికాంబికయు, తొడల నుండి చీర్వాణియు, ఊరుమూలముల నుండి పేర్వాణియు, స్తనముల నుండి జక్కులాంబయు, పృష్టాంతము నుండి యెన్నికాంబికయు, ముక్కు నుండి ముగ్ధయు, కొప్పు నుండి కొండవాణికయు, నేత్రముల నుండి కామేశ్వరియు, నాభినుండి పురుష దగు పోతేశ్వరుండును, పృష్ఠ మూలము నుండి వీరేశ్వరుండును ఆవిర్భవించిరి. వీరిలో కామేశ్వరీ దేవియే ప్రముఖ మైనది. ఆమెయే లక్ష్మి, పార్వతి సరస్వతి, మాయ, ఈశ్వరి అని పిలవబడు చుండును.

శ్లో ॥ తాసాం శృంగారరంగాణి కల్పితాని పురాదశ । క్రమశః సైకత రంగం చిత్రరంగోరురంగకే। మృదురంగం రక్తరంగం ముక్తారంగాతి రంగకే। పీతరంగం హ్రస్వరంగం విస్మృతం రంగమేవచ । రంగకేళి గతానాం వై వస్త్రాణ్యాభరణానిచ । ప్రపంచ మాతాపితరౌ పేటీభిర్ద ధతుస్సమమ్ ॥

**తాత్పర్యము :**

వీరికి పది శృంగార రంగములు గూడా కల్పించబడినవి. 1. సైకత రంగము, 2. చిత్ర రంగము, 3. ఊరు రంగము, 4. మృదు రంగము, 5. రక్త రంగము, 6. ముక్తా రంగము, 7. అతి రంగము, 8. పీత రంగము, 9. హ్రస్వ రంగము, 10. విస్తృత రంగము అనునవి.

ఇట్టి రంగములయందు విహరించు దేవతలకు వస్త్రములను, ఆభరణములను గూడ పార్వతీపరమేశ్వరులు పెట్టెల కొలది సమకూర్చిరి.

## లీలాడోలోత్సవం - వసంతోత్సవము

శ్లో ॥ ఆనందవాపికాతీరే హరి బ్రహ్మాదిసేవితే ।
లీలాడోలో త్సవం చక్రుర్దేవాసుర నరాద్భుతం ॥

**తాత్పర్యము :**

వీరికి ఆనందవాపీ తీరమున బ్రహ్మ, విష్ణువు మున్నగు దేవత లందరును లీలాడోలోత్సవమును జరిగించిరి. అది దేవతలకు, మానవులకు గూడా అద్భుతముగా నుండెను.

శ్లో ॥ హరిద్రాలేపనాభ్యం గమస్సరోభిస్సమం ముదా । జలక్రీడాం తథా చక్రుస్సర్వ తీర్థగతామరైః । బ్రహ్మాండ భాండ మధ్యస్థై స్సహదేవీ సమన్వితైః ॥ పీతాంబరధరా స్తత్రపుష్పా పచయమంగనాః । కృత్వాబ్జాదీని సంగృహ్యా మనోజ్ఞాని ముదాన్వితాః । తత్పుష్పాంచిత ధమిల్లాః ఘుటికా పూరితోదకాః । వసంత కేళీం చకృస్తాః శృంగాధిభిరతంద్రితాః । నానా పుష్పరసై స్సార్థం నానారత్న సమన్వితైః ॥

**తాత్పర్యము :**

దేవతాస్త్రీలు, అప్సరస్త్రీలు మున్నగు వారందరూ ఈ దేవతలకు పసుపు, నల్గుబిండి మున్నగునవి, పూసి అభ్యంగనస్నాన మొనరించిరి. జలక్రీడలను గావించిరి. దేవతా స్త్రీలతో గూడి యీ దేవతలందరూ, పుష్పాపచయ మొనర్చి, తామరపువ్వులు మున్నగు మంచి

Sri Maha Kameswari Seva Trust

మంచి పూలను కొప్పు లందమర్చిరి. కొమ్ములు పిచికారీలు మున్నగు వాటితో జలమును గ్రహించి పుష్పరసముల గ్రహించియు వసంతోత్సవ మాచరించిరి.

## లోకపాలనేచ్ఛా ప్రకటన

శ్లో ॥ బహిర్గత్వా తతఃశ్శీఘ్ర మేకా కామేశ్వరీ స్వయమ్ । వటవృక్షం సమారూడా స్సందిశ్యాత్మ స్సహోదరీః । కాశీ రామేశ్వర గయా కాంచ్యాది స్థానకాన్ ప్రతి । సమానీయ చ తత్ర త్య దేవతా స్సకలాః స్వయమ్ । తాభి స్సంసేవితా నిత్యం లోకరక్షణ లోలుపా, ।ప్రభుత్వం సర్వలోకానాం యయాచే పితరౌసుతాః ॥

**తాత్పర్యము :**

ఆ సమయమున కామేశ్వరిదేవి కొంతదూరము వెళ్ళి అచట మఱ్ఱి వృక్షమునెక్కి కూర్చుని తన సోదరీలనందరినీ, యితర దేవతా స్త్రీల నందరినీ, కాశీ, రామేశ్వరం, గయ, కాంచీ మున్నగు పుణ్యస్థలముల నుండి అచట దేవతల నందరినీ రప్పించి తాను లోకరక్షణ యందు అభిలాష గలదై పార్వతీ పరమేశ్వరులను తనకు సర్వలోక పాలకత్వ మిమ్మని కోరెను.

## పితృభ్యాం కామేశ్వర్యై వరప్రదానమ్

శ్లో ॥ అభినంద్యాథ పితరౌ సుతాం దుహితృ వత్సలౌ । బ్రహ్మశక్తి సమాయుక్తాం విష్ణుశక్తి సమన్వితామ్ । శివశక్తి సమాయుక్తాం కృత్వా చక్రతురీశ్వరీం । కులేశ్వరీం మనుష్యాణాం ఈప్సితార్థ ప్రదాయినీం ।తథాప్రభృతి సాదేవీ శక్తిత్రయ సమన్వితా ।పూజ్యతే సర్వదా దేవైః భక్తాభీష్ట ప్రదాయినీ ॥

**తాత్పర్యము :**

అందుకు తల్లితండ్రులగు పార్వతీ పరమేశ్వరులు చాల సంతసించి దుహిత వాత్సల్యముచే వారు ఈ కామేశ్వరీ దేవికి బ్రహ్మశక్తిని, విష్ణుశక్తిని, శివశక్తిని ప్రసాదించి మానవుల సమస్త కోరికలనూ సిద్ధింపజేయు కులేశ్వరినిగా అనుగ్రహించిరి. అప్పటి నుండియూ ఆ కామేశ్వరీదేవి శక్తి త్రయముతో కూడుకొన్నదై దేవతల చేతనూ మానవుల చేతను గూడా భక్తాభీష్ట ప్రదాయిని అని కొనియాడబడుచు పూజలందుకొనుచున్నది.

శ్లో॥ కలౌ పాపౌఘ బహుళే నరాణాం దుష్ట చేతసాం ।
దురాచార రతానాం చ దుష్టానాం చ దురాత్మానామ్ ।
బ్రహ్మఘ్నానాం కులఘ్నానా మపి సంరక్షణాయ సా ।
జాగర్తి భూతలే నిత్యం కామేశీ బద్ధకంకణా ॥

**తాత్పర్యము :**

పాపాత్ములకు నిలయమును, దుష్ట చేతస్కులు, దురాచారరతులు బ్రహ్మహత్యాది సమస్త పాతకములు చేయువారు, కులములను హింసించు వారు అగు నరులకు యీ కలియుగ మందు భక్తులగు మానవుల సమస్త పాపములను పోగొట్టుటకై బద్ధకంకణయై యీ కామేశ్వరీదేవి నిత్యము జాగరూకతతో నిలిచియున్నది.

శ్లో॥ తస్యాః ప్రపూజనం పుణ్యం కలావపి విశేషతః ।
పరస్త్ర్యా సక్తమనసాం పరద్రవ్యాభిలాషిణామ్ ।
నాస్తికానాంచ మూఢానాం గతిః కామేశ్వరీ నృణామ్ ॥

**తాత్పర్యము :**

అట్టి కామేశ్వరీదేవి పూజ చాలా పుణ్యప్రదము. మరియు ఈ కలియుగములో తరచు పరస్త్రీల యందాసక్తి కలవారున్నూ, పర ద్రవ్యాభి లాషులున్నూ, నాస్తికులు, మూఢులను యగు మానవులు హెచ్చుగా నుందురు. అట్టివారిని తరింపజేయుటకు ఈ కామేశ్వరీ పూజయే ముఖ్యమగు గతియై యున్నది.

**నారద ఉవాచ :**

శ్లో॥ తత్పూజనం కథం కార్యమ్ ఆత్మ భక్తైః కలౌ యుగే ।
తద్విధానం మమాచక్ష్వ సర్వలోక పితామహ ॥

**తాత్పర్యము :**

ఓ లోకపితామహా! తండ్రీ ! కలియుగము నందలి మానవులు తరించుటకు ఆ కామేశ్వరి నెట్లు పూజింపవలయును? ఆ విధానమును నాకు సెలవిమ్ము.

## శ్రీకామేశ్వరీ వ్రత విధానమ్

**బ్రహ్మోవాచ :**

ఉత్తరాయణే భానౌ మకరస్థే దివాకరే । ఆద్యంత యోశ్శుభాదీనాం శుక్లపక్షే విశేషతః । భార్గవేందుబుధాదిత్య గురూణా మేవవాసరే । యధామనోహరం భక్త్యా యథానిర్దిష్ట మాత్మని । తథైవా నూన మాబాల మావృద్ధాన్ బాంధవైః సహ । ప్రాతః స్నాత్వా శుచిర్భూత్వా కామేశ్యాః వ్రతమాచరేత్ । స్వశక్త్యైవ సువర్ణేన రౌప్య తామ్రాదికేనవా । సహజా సప్తకయుతాం సోదరద్వయ సంయుతాం । లీలాడోలా మధ్యగతా మశక్త శ్చేత్సుదారుణా । కామేశ్వర్యా కృతిం

కుర్యాద్విత్త శాఠ్యం నకారయేత్ ॥ స్వగృహ స్యోత్తరే దేశే మంటపం కారయేతత్తః । తన్మధ్యే త్రిదళం పద్మం యవైర్వా తండులై శ్శుభైః ॥

**తాత్పర్యము :**

సూర్యుడు ఉత్తరాయణములో నుండగా మకరమాస మందలి శుక్లపక్ష మందుననూ, శుభకార్యముల అనంతరము లందున్నూ, ఈ కామేశ్వరీ పూజ చేసుకొనుటకు చాల ప్రశస్త మైనది. ఆది, సోమ, బుధ, గురు, శుక్రవారములు చాల మంచివి. భక్తితో మనోహరమగునట్లు తనకు సంతోషము కలుగునట్లు, బంధువులతో కూడి మిక్కిలి వైభవముగా కామేశ్వరీపూజను జరిపించవలయును. ప్రాతఃకాలమందు స్నానము చేసి శుచియై కామేశ్వరీ వ్రతము నాచరించవలయును. తనశక్తి ననుసరించి, బంగారము, వెండి, రాగి మున్నగు లోహములచే, కామేశ్వరీదేవిని సోదరీ సోదరులతో కూడి యుండి విలాసముగా ఉయ్యాలలో మధ్యనున్నదానినిగా నిర్మించి పూజించ వలయును. శక్తి లేనిచో మంచిదారువు (కఱ్ఱ) చేతనైననూ కామేశ్వరీ విగ్రహమును నిర్మించుకొనవలెను. లోభత్వము పనికిరాదు. తన గృహమందలి ఉత్తర ప్రదేశమున మండపమును నిర్మించి మండప మధ్యభాగ మందు త్రిదళాకృతిగా పద్మముగా నేర్పరిచి యవలచే గాని, తండులములచే గాని మండపము నిర్మించవలెను.

శ్లో॥ ప్రతిమాం తత్ర సంస్థాప్య పూజయే ద్బంధుభి స్సహ ।
శ్వేతగంధాక్షతైః పుష్పైఃహారిద్రాకుంకుమాన్వితైః ।
ధూపైర్దీపైశ్చ నైవేద్యైః గుడపిష్టార్ద్ర సూపకైః।
రంభాఫలై ర్నారికేళైః రిక్షుఖండై ర్గుడోదకైః ।

యేవమన్య ఫలాపూపై ర్నై వేద్యం కారయేత్సుధీః ।
సువర్ణపాత్రే గోదుగ్ధం నిధాయాదాయ భక్తితః ।
తదా తదానంద సరస్తీర్థ ప్రతినిధిం సుధీః ।
కృత్వాత్మ బాంధవైస్సార్ధం కుర్యా దవబృథం మునే ।
వృద్ధానుపూర్వ మాబాలం దేవీగాన పురస్సరం ।
శ్రద్ధాభక్తి యుతో మర్త్యః పూజాంతే తత్కరోతి యః ।
గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక ।
తత్పంచ ప్రస్తశాలి యవ గుడపిష్టాదికం మునే ।
వృద్ధాను పూర్వమాబాలం ప్రత్యేకం మిథున క్రమాత్ ।
దత్తపూర్వం చిరంటీభ్యో భక్షయేద్భిక్షితం శుభే ।
తదేవ కామకామేశి దత్తమిత్యను భావయేత్ ।
నృత్తగీతైశ్చ వాద్యైశ్చ పురాణపఠనాదిభిః ॥

**తాత్పర్యము :**

దానియందు ప్రతిమ నుంచి బంధువులతో గూడినవారై కామేశ్వరీ దేవిని పూజింపవలయును. తెల్లని మంచి గంధము, అక్షతలు, పసుపు, కుంకుమలతో పూజింపవలయును. ధూపములచేతనూ, దీపములచేతనూ, నైవేద్యములచేతను అర్చించవలయును. చలిమిడి, వడపప్పు మున్నగు వాటిని నివేదించవలయును. అరటిపళ్ళు, కొబ్బరి ఫలములు, చెరకు ముక్కలు, పానకము, ఇట్లే అప్పములు, పాయసము మొదలగు, భక్ష్యములు నైవేద్యము పెట్టవలయును, బంగారుపాత్రయందు ఆవుపాలు పోసి వాటిని గూడ నివేదింపవలయును. పిమ్మట, ఆనందతీర్థ జలము

యొక్క ప్రతినిధిగా భావన చేసి పాలతో, భక్తితో, బంధువులతో అవభృథ స్నాన మాచరించ వలయును, ఆ బాలస్త్రీ వృద్ధు లందరునూ దేవిని గూర్చి పాటలు పాడుచూ, పూజాంత మందు భక్తితో శ్రద్ధగా యిట్లు పూజను జరిగించి ఆనందతీర్థ సంబంధమైన గోక్షీరములను బంధు సహితముగా మార్జన చేసుకొనవలయును. ఇట్లు చేసినచో గంగాది సర్వతీర్థముల యందునూ స్నానమాచరించి నంతటి ఫలము నొందుదురు. మరియు అయిదు మానికల పిండికి తక్కువ కాకుండా ఐదు కుంచముల  పిండితో శక్తిననుసరించి చేసిన చలిమిడి ఉండలు వృద్ధ దంపతులు మొదలుగా వరుస క్రమముగా ఈ చలిమిడి ఉండల నివ్వవలయును. తరువాత వారి నుంచి యాచించి తాను ఆ చలిమిడిని కొంచెం తీసుకొని అది కామేశ్వర, కామేశ్వరీ దేవతలచే యివ్వబడిన దానినిగా భావన చేసుకుంటూ, తానూ భార్య వగైరా కుటుంబము వారు భక్షించవలెను. ఆ రోజున నృత్త గీతాదులచేతనూ మంగళవాద్యములతో, పురాణ పఠన శ్రవణాదులతో గడపవలయును.

శ్లో॥ తేషయేద్గణనాతీతాన్ విప్రాన్ దాన సత్కృతి భోజనైః । బంధుభి స్స్వజనై స్సార్థ మర్చయేచ్చ సువాసినీః । అధవైకోత్తర శతం చిరంటీనాం కవిద్వయం । తర్పయే దథవాయోషి త్సప్తకం విప్రయుగ్మకమ్ । భోజయే ద్భక్తి సంయుక్తః స్వయం భుంజీత బంధుభిః । దక్షిణాం చ యధాశక్తి వస్త్రాణ్యాభరణాని చ । దధ్యాదిదం యః కురుతే కామేశీ పూజనం మునే। తస్యకార్యాణి సిధ్యంతే నాత్ర కార్యా విచారణాః ।

**తాత్పర్యము :**

ఆ రోజున విచ్చేసిన బ్రాహ్మణులను దానములచేతను భోజనముల చేతను సంతోషపెట్టవలయును. తన యింటివారితోను బంధువులతోను గూడి ఆ రోజున సువాసినీ స్త్రీలను అర్చించ వలయును. నూట ఎనమండు గురు పేరంటాండ్రను గాని, యిద్దరు కవులను గాని, లేక ఏడుగురు ముత్తైదువలను, యిద్దరు బ్రాహ్మణులను గాని ఆ రోజున భక్తితో భుజింప చేయవలయును. అటుపిమ్మట బంధువులతో భుజించ వలయును. పేరంటాండ్రుకు వస్త్రములు, ఆభరణములు, దక్షణలను యథాశక్తిగ సమర్పించి సత్కరింపవలయును. ఈ ప్రకారము ఈ కామేశ్వరీపూజ నెవ్వరు చేయుదురో వారిసమస్త మనోరథములు సర్వకార్యములు సిద్ధించును. ఇందుకు సందేహ మేమియునూ లేదు.

శ్లో॥ త్రైలోక్య విస్తృంచైవ తద్వ్రతం సర్వవ్రతోత్తమమ్ । కృతమే తద్వ్రతం సర్వైః పూర్వకల్పే సురాసురైః । శక్రే ణాచరితం పూర్వం వృత్రాసుర వధే తధా । అమృతో త్పాదనార్థాయ కృతం దేవాసురరైరపి । భగీరథేన తద్వచ్చ గంగామానయతాపురా । రామచంద్రేణ తద్వచ్చ సీతాయాః పరిమార్గణేః । గోవర్ధన స్యోద్ధరణే కృష్ణేనాపి మహామునే । కృతం బ్రహ్మర్షిభి స్సార్థం కురు త్వమపి భక్తితః । విజయ స్తే భవేన్నూనం సర్వలోకేషు నారద ॥

**తాత్పర్యము :**

ఈ వ్రతము అన్ని వ్రతములకంటెను చాల ఉత్తమమైనది. ముల్లోకములయందును ప్రసిద్ధిచెందినది. పూర్వ కల్పములయందు ఈ వ్రతము దేవతలచేతనూ, అసురులచేతను గూడ చేయబడినది. వృత్రాసురుని వధించు సమయమున దేవేంద్రునిచే యీ వ్రతమాచరింపబడినది. అమృతోత్పాదన సమయమున దేవాసురులచే ఈ వ్రతమాచరింపబడినది. గంగను

భూలోకమునకు తీసుకొనివచ్చు నప్పుడు భగీరథుడీ వ్రతమును జేసి కృతార్థు డయ్యెను. సీతాదేవిని వెతుకుచున్న సమయంబున శ్రీరాముడీ వ్రతము నొనరించెను. ఓ నారదా! గోవర్ధనపర్వతము నుద్ధరించునపుడు శ్రీకృష్ణుడీ వ్రతమును చేసెను. భక్తితో బ్రహ్మర్షు లందరితోను నీవు గూడ యీ వ్రత మాచరిచుము. సర్వలోకముల యందును నీకు విజయము చేకూరును.

## ఫలశ్రుతి

శ్లో॥ విద్యార్థీ లభతే విద్యాం యశోర్థీ చాప్నుయాద్యశః।
ధనార్థీ లభతే విత్తం పుత్రార్థీ లభతే సుతాన్ ॥

**తాత్పర్యము :**

మరియు విద్యనుకోరి యీ వ్రత మాచరించిన విద్యలు వచ్చును. కీర్తినిగోరి చేసినచో కీర్తినొందును. ధనమునుకోరి చేసినచో ధనమును, పుత్రులనుగోరి యీ వ్రతమాచరించిన పుత్రులను బొందుదురు. ఇది సత్యము.

శ్లో॥ బ్రాహ్మణః క్షత్రియో వైశ్య శూద్రో వాప్యథవాస్త్రియః।
భక్త్యా శ్రీకామకామేశీ వ్రతం కుర్యా ద్యథావిధి ॥

**తాత్పర్యము :**

బ్రాహ్మణులుగాని, క్షత్రియులుగాని, వైశ్యులు, శూద్రులుగాని లేక స్త్రీలుగాని యీ కామకామేశ్వరీ వ్రతమును యధావిధిగా చేసుకొనవచ్చును.

శ్లో॥ కామేశ్వరీ పూజకస్తు గజాంతైశ్వర్య మాప్నుయాత్। మానవానా మిదం పుణ్యం కార్యం సర్వయుగే ష్వపి। కలౌ ఘోరే కార్యమే తద్వ్రతం విధి విధానతః। యఏవ మాచరే ద్విద్వాన్ నారీవా పురుషోపి వా ॥ ఇహ భుంక్త్వాఖిలాన్ భోగానంతే కామేశ్వరీం స్మరన్। సువర్ణ నవరత్నాఢ్యం విమాన మధిరుహ్యాచ ॥ గంధర్వై స్తూయమానశ్చ నృత్యద్భిశ్చా ప్సరోగణైఃలోకా లోక మనుప్రాప్య

Sri Maha Kameswari Seva Trust

పూజ్యమానా సురాసురైః। కామేశీ నగరం గత్వా కులకోటిసమన్వితః। దేవీ సాయుజ్య మాప్నోతి పునరావృత్తి వివర్జితమ్ ॥

యఏవంకురుతే భక్త్యా శ్రావయేద్వాశృణోతివా।
సయాతి శాంభవీలోకం జరామరణవర్జితం ॥

ఇతి శ్రీశక్తి పురాణే బ్రహ్మనారద సంవాదే కామేశ్వరీ వ్రతకథాధ్యాయః సమాప్తః ॥

**తాత్పర్యము :**

ఈ కామేశ్వరీ పూజచేసినవారు గజాంతైశ్వర్యము నొందుదురు. అన్ని యుగములందును మానవులకు ఈ వ్రతము ఉత్తమోత్తమ మైనది. కలియుగము నందు యీ వ్రతము తప్పక ఆచరించ తగినది. ఇట్లు పురుషులు గాని, స్త్రీలు గాని యెవరు చేయుదురో వారు ఇహ లోకములో సర్వసౌఖ్యములనొంది, అంత్య కాలమున ఈ కామేశ్వరీ స్మరణ కలిగి దానిచే నవరత్న ఖచితమగు బంగారు విమానము నదిష్ఠించి, గంధర్వులచే కొనియాడబడుచు, అప్సరసల నృత్య గీతముల నానందించుచు ఊర్ధ్వ లోకముల కరిగి,దేవతలచే కీర్తింపబడుచు, పునరావృత్తి రహితమగు కామేశ్వరీ నగరమును జేరి దేవి సాయుజ్యము నొందెదరు.

కావున యే మానవులు యీ వ్రతమును భక్తి శ్రద్ధలతో చేసెదరో లేక యీ వ్రతకథను సాంతముగా, సావధానముగా విందురో, వినిపించుదురో వారు జరామరణ వర్జితమగుదేవీ లోకము నొందెదరు.

ఇట్లు శక్తి పురాణమందలి నారదబ్రహ్మసంవాద రూపమగు కామేశ్వరీ వ్రతకథ సమాప్తము.

Sri Mata Kameswari Seva Trust

# శ్రీలలితా సహస్ర నామముల విశిష్టత

('వాగ్దేవీవరపుత్ర' ఆర్షధర్మోపన్యాసకేశరి బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారి , శ్రీలలితా సహస్రనామ వైభవం ప్రవచనాల నుండి)

బ్రహ్మాండ పురాణాంతర్గత **శ్రీలలితా సహస్ర నామములు** అపౌరుషేయం. వేదసమం. అతీంద్రియ విజ్ఞానం. అనంతశక్తి శ్రీలలితా సహస్ర నామాలలో నిగూఢంగా ఉన్నది. ధర్మశాస్త్రం, వేదాంత శాస్త్రం, తత్త్వ శాస్త్రం, యోగ శాస్త్రం, మంత్ర శాస్త్రం, ఉపనిషత్తులు ఇంకా ఎన్నో ఈ రహస్య నామాలలో దాగి ఉన్నవి. సర్వశాస్త్రాల సారం ఈ రహస్య నామాలు.

శ్రీచక్ర, మంత్ర దేవతా సంకేతాలు ఉండుటచే ఇవి రహస్య నామాలు. శ్రీలలితా సహస్రనామాలు గొప్ప మాలా మంత్రం. దేవీ మహాత్మ్యం, చండీ సప్తశతి, సౌందర్య లహరి, లలితోపాఖ్యానం తరువాత శ్రీలలితా సహస్రనామాలు శ్రీవిద్యలో ప్రధానమైనవి.

శ్రీలలితా సహస్రనామాల కూర్పులో నామవైభవం, రూప వైభవం, మంత్ర వైభవం, తత్త్వ వైభవం, యోగ వైభవం ఇలా షడ్వైభవాలతో అనుష్టుప్ చందస్సులలో ఈ సహస్ర నామాలు సాగుతాయి.

శ్రీలలితా సహస్ర నామాలలో కథ ఉంది. అమ్మవారి ఆవిర్భావం నుంచి భండాసుర సంహారం వరకు. భండాసుర సంహారానికై దేవతల ప్రార్థన మేరకు ఈశ్వరుడు రగిల్చిన చిదగ్ని కుండం నుంచి దేవకార్యార్థం (లోకరక్షణ) సర్వ దేవతా శక్తుల ఏక రూపంగా ఆవిర్భవించింది శ్రీలలితా పరాభట్టారిక. సృష్టి స్థితి లయ

కారిణి శ్రీమాత. చతుర్భుజములతో పాశం, అంకుశం, చెఱకు విల్లు, పుష్పబాణాలు ధరించి సర్వాభరణ భూషితయై షోడశవర్షప్రాయగా ఆవిర్భవించింది శ్రీలలితా మహా త్రిపుర సుందరి. మంత్రములే ఆభరణములు. లోకాతీత లావణ్యమే (సౌందర్యం) శ్రీలలిత. సత్ చిత్ ఆనందం సచ్చిదానందమూర్తి. చైతన్యరూపిణి, శాంత మూర్తి శ్రీలలిత. సర్వ అరుణ అమ్మవారు. ఆమె పాదాలనుండి ప్రసరించే అరుణ కాంతులు లోకాలకు వెలుగు నిస్తున్నవి. అగ్ని, సూర్య, చంద్ర కళలకు మూలం ఆమె పాదాల కాంతియే.

ఆవిర్భవించిన అమ్మవారు పరశంభు ఎదుట నిలబడెను. బ్రహ్మాది దేవతలు, ఋషులు అమ్మవారిని స్తుతించి, అఖండ

---

* **దేవఋషి గణములు అమ్మవారిని ఈ క్రింది విధముగా స్తుతించి శరణాగతి చెందేరు.**

**"యదితుష్టాసి కల్యాణి వయం దైత్యేంద్ర బాధితాః దుర్లభమ్ జీవితమ్ చాపి త్వాగతాః శరణార్థినః"**

(అమ్మా! మాయెడ ప్రసన్నురాలవైతే దైత్యేంద్రులు–భండాసురాది రాక్షసులచే పీడితులమై యున్న మమ్మల్ని అనుగ్రహించి, ఆ రాక్షసులను సంహరింపవమ్మా! నువ్వు తప్ప శరణ్యురాలు మరొకరు లేరు.)

**"సర్వజ్ఞ సాక్షిభావేన తత్తత్ కామానపూరయేత్ త్వం దృష్ట్వా చరితమ్ దివ్యం బ్రహ్మలోక పితామహాః కామాక్షీతి దదానామ దదౌ కామేశ్వరీపిచ"**

**(శ్రీచక్ర బిందు స్థానంలో కామేశ్వరాంక స్థిత అయిన కామేశ్వరియే కామాక్షి. అందుకే బ్రహ్మదేవుడు "కామాక్షీ కామేశ్వరీతిచ" అన్నట్లు బ్రహ్మాండ పురాణంలో చెప్పబడింది.)**

**"కామాం మనోరథ దదాతి ఇతి కామదాయినీ (మనోరథముల ఈడేర్చు తల్లి.)** తపోదీక్షలో నిష్క్రియుడై ఉన్న పరబ్రహ్మని ఆశ్రయించి, ప్రేరేపించి, సృష్టి స్థితి లయలను చేయించే శక్తి ఏదైతే ఉన్నదో ఆ శక్తే కామాక్షి. 'శివాఅయిన జగదంబికే' భక్తులకు శివసాయుజ్యాన్ని ప్రసాదిస్తుంది. అందుకే ఆమే 'శివజ్ఞాన ప్రదాయిని. పరబ్రహ్మప్రాప్తిని కలుగజేసే విద్యాశక్తియే కామదాయిని. కనుక కామాక్షి – కామదాయిని.)

Sri Maha Kameswari Seva Trust

ఆనందంలో మునిగిపోయేరు. అమ్మవారి కడగంటి చూపు తగలగానే వారి కోరికలన్నీ తీరిపోయినవి. కామాక్షీ అని బ్రహ్మ కీర్తించి, కామేశ్వరి అని అన్వర్థ నామధేయాన్ని ప్రకటించెను **(కామాక్షి - కామదాయిని).**

దేవతలు లలితాంబకు వివాహం చేయ తలపెట్టేరు. ఆమె లోకాతీత లావణ్యములకు తగినట్లు శివుడు తన రూపం మార్చుకొని కామేశ్వరు డయ్యెను. "కమనీయత్వాత్ కామః" కమనీయమైన రూపము, అన్నిటినీ మించిన అందము కమనీయము. సృష్టి చేయాలన్న కోరిక (ఇచ్ఛ) కలవాడు కనుక కామేశ్వరుడు. అతని సంకల్ప శక్తి కనుక లలిత* కామేశ్వరి అయినది.

కామేశ్వరి - కామేశ్వరుల వివాహం జరిగింది వైభవంగా. కన్యాదాత నారాయణుడు (కాంచీపురంలో కామాక్షి ఏకామ్రేశ్వరుల వివాహం.) శ్రీమహారాజ్ఞి రాజరాజేశ్వరి అనేకకోట్ల బ్రహ్మాండ జనని వివాహము అయిన తరువాత తన స్వస్థానమునకు వెడలిరి. సుధాసాగరం మధ్యలోనున్న మణిద్వీపములో సుమేరుశృంగముల**

---

* లలిత అంటే ఆదిశక్తి, సంకల్ప శక్తి. ఈశ్వరుని సంకల్పశక్తిని ఉపాసించడమే లలితోపాసన (తన్మే మనః శివసంకల్పమస్తు). ఈశ్వరుని ఆశ్రయించుకున్న శక్తి కనుక ఈశ్వరుని నుంచి వేరు కాదు. అందుచే శివాంకస్థ. శివ = మంగళం; శివా = సర్వ మంగళ; శివా - పరిపూర్ణ నామం; భవాని, ఉమ రహస్య నామాలు.

** తూర్పున బ్రహ్మ శిఖరం, నైఋతిని విష్ణు శిఖరం, వాయవ్యమున రుద్ర శిఖరం, త్రికోణము మధ్య విశ్వకర్మ నిర్మితమైనది శ్రీమన్నగరం. అమ్మవారు సమస్త లోకములను పరిపాలిస్తుండగా శివుడు సాక్షిగా చూస్తూ వుండును. శివశక్తు లభిన్నము. (దీపము - కాంతి). యా ఉమా సా స్వయం విష్ణుః)

Sri Maha Kameswari Seva Trust

మధ్య త్రికోణము శ్రీమన్నగరము. (సుమేరుశృంగ మధ్యస్థా శ్రీమన్నగర నాయికా) । ఆ త్రికోణ బిందు స్థానములో సువిశాల సప్త లోహ ప్రాకారముల మధ్యలో కదంబ వృక్ష సమూహముల మధ్యనున్న చింతామణి గృహం శ్రీమాత (శివశక్తుల) నివాసస్థానం. విశ్వకర్మ నిర్మితం.

సమస్త జ్యోతిర్గణములు దేనిని ఆధారంగా చేసుకొని తిరుగుచున్నవో అది సుమేరు. విశ్వానికి బిందుస్థానం. శ్రీచక్రమే సుమేరు.

ఇక పట్టాభిషేకము. పంచ బ్రహ్మాసనముపై కామేశ్వరి కామేశ్వరుని అంకముపై కూర్చొని యుండగా బ్రహ్మాది దేవతలు వారిని వైభవోపేతముగా పట్టాభిషిక్తులను చేసిరి.

మణిద్వీపములో (స్వయం ప్రకాశ జ్ఞానం) సుమేరు శృంగముల మధ్య (త్రికోణముల మధ్య) శ్రీమన్నగరములో సప్త ప్రాకారముల నడుమ నున్న ఏడవ ఆవరణలో మహా పద్మాటవీ మధ్య కదంబ వనసమూహము లతో ఆవృతమైన చింతామణి గృహంలో పంచ బ్రహ్మాసనముపై కూర్చొని శ్రీమహారాజ్ఞి అనేక కోట్ల బ్రహ్మాండాల విశ్వాన్ని అంతటిని తన కడగంటి చూపులతో పరిపాలిస్తున్నది.

ఇక భండాసుర సంహారానికి బయలుదేరు అమ్మవారు ఒక్కరే. మందహాసం చేయగానే కిరణాలు వచ్చినట్లు అమ్మవారి నుండి కోట్ల కొలది శక్తిసేనలు ఆయుధాలు ధరించి మహా కదనోత్సాహాలతో వెలువడ్డారు. 64 కోట్ల శక్తిసేనలు అమ్మవారి నుంచి వచ్చేరు.

రెండు ప్రధాన శక్తులు అమ్మవారినుండి వెలువడ్డారు. కుడిప్రక్క నుండి శ్యామల మంత్రిణి (జ్ఞాన శక్తి). ఎడమప్రక్క నుండి వారాహి దండనాథ సర్వసైన్యాధ్యక్షురాలు వచ్చిరి.

అమ్మవారి అంకుశము నుండి కోట్లకొలది గజబలం సంపత్కరీ దేవి నాయకురాలిగా వెలువబడ్డాయి. అమ్మవారి పాశం నుండి కోట్లకొలది అశ్వబలం అశ్వారూఢాదేవి నాయకురాలిగా వెలువడ్డాయి.

శ్రీచక్రమే అమ్మవారి రథం. సర్వమంత్రశక్తుల సమాహారమే శ్రీచక్రం. అమ్మవారి రథం నుంచి రెండు రథాలు వచ్చేయి. కుడిప్రక్క రథంలో శ్యామల (మంత్రిణి), ఎడమప్రక్క రథంపై వారాహి (దండనాథ) ఆసీను లయ్యారు.

క్రియాశక్తి వారాహి; జ్ఞాన శక్తి శ్యామల; ఇచ్ఛాశక్తి శ్రీలలిత. ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తులతో కూడిన ఈశ్వరుని సంకల్ప శక్తియే శ్రీమాత.

మహాకామేశ్వరుని అంకమందు కూర్చున్న పరాశక్తి లలితా పరా భట్టారిక మహాకామేశ్వరికి జయజయ ధ్వానాలు చేస్తూ భండాసుర సేనలపై యుద్ధానికి బయలుదేరేరు శక్తిసేనలన్నీ.

శక్తిసేనలను భండాసురుని మాయాయుద్ధం నుండి రక్షించుటకు జ్వాలామాలిని అగ్నిజ్వాలలను ప్రాకారముగా బహిరావరణలో ఏర్పాటు చేసిరి. అంతరావరణలలో శ్యామల, వారాహి, సంపత్కరి, అశ్వారూఢాది ముఖ్య సేనానాయకులు యుద్ధ సన్నద్ధులై వుంటారు. త్రికోణ మధ్య బిందు స్థానంలో నున్న అమ్మవారిని త్రికోణ బహిరావరణలో నుంచి పదివేల మంది నిత్యాదేవతలు రక్షిస్తుంటారు. వారు కాలమునకు అధిదేవతలు, కాలస్వరూపులు.

Sri Maha Kameswari Seva Trust

అమ్మవారిని వెనుకనుండి దెబ్బతీయాలని వేసిన ఎత్తులను చిత్తు చేసి 15 మంది భండాసురుని (చీకటి శక్తులు) సేనానాయకులను వధిస్తారు. తిథినిత్యా దేవతలు (వెలుగు శక్తులు). సంపత్కరీ దేవి అసుర సేనా నాయకుడు దుర్మదిని దునుమాడింది.

పరాక్రమవంతులైన 30 మంది భండాసురుని పుత్రులు అక్షౌహిణుల సేనలతో అమ్మవారిపై యుద్ధానికి వచ్చేరు. వారిని వధించుటకు శ్రీమాత హృదయం నుండి (బీజశక్తి, ప్రాణశక్తి) వచ్చింది., **బాల** నవవర్షప్రాయ. ప్రధాన అక్షరవిద్య, నవాక్షరవిద్య, జ్ఞానాధి దేవత బాల. బాల రథాన్ని (కర్ణీ రథం) వేయి హంసలు నడుపుతుండగా నారాయణాస్త్రం ప్రయోగించి భండపుత్రుల అక్షౌహిణుల సేనలను క్షణంలో దగ్ధం చేసింది. ఒకే ఒక్క అర్ధచంద్ర బాణం ప్రయోగించగానే ముప్పది భండ పుత్రులకు ముప్పది మంది బాలాత్రిపుర సుందరులు కనిపించేరు. వారందరిని బాల ఆ ఒక్క బాణంతోనే సంహరించింది. బాల ఎరుపు పరికిణి, రవిక ధరించి, చతుర్భుజాలతో జపమాల, పుస్తకం ధరించి వరద, అభయ హస్తాలతో కల్హారం అన్న కమలంపై ఆసీనురాలై అరుణకాంతులతో దిక్కులు వెలిగిపోతూ వున్న బాలవిక్రమానికి శ్రీమాత ఆనందించింది. (భండపుత్ర వధోద్యుక్త బాలా విక్రమ నందితా)

భండాసురుని కుడిఎడమ భుజాలనుండి వచ్చినవారు విశుక్రుడు విషంగుడు. శ్యామల (మంత్రిణి) విశుక్షుడిని (తేజస్సుని హరించేవాడు) వారి అపార సేనావాహినితో బ్రహ్మాస్త్రమును ప్రయోగించి సంహరించెను. సర్వసైన్యాధిపతి వారాహి విషంగుడిని

(దుస్సాంగత్యము), వాని అఖండ సేనలను నాగలితో లాగి ముసలములతో కొట్టి సంహరించింది.

శక్తిసేనలను ఎదుర్కోలేక భండాసురుని సేనానాయకుడు విశుక్రుడు మాయోపాయంతో జయవిఘ్న శిల యంత్రములో క్షుద్ర శక్తులను ఆవాహన చేసి, బహిరావరణలో శక్తిసేనలున్న భూమి అడుగు పొరల క్రింద రహస్యంగా పెట్టేడు. దాని ప్రభావంతో శక్తిసేనలు చేష్టలుడిగి యుద్ధం ఆపివేసాయి. ఆ విషయం తెలుసుకున్న కామేశ్వరి చిరునవ్వు నవ్వుతూ కామేశ్వరుని ముఖం చూచేరు. ఆయన కూడా మందహాసం చేస్తూ అమ్మవారిని చూచెను. ఇద్దరి చూపులు కలిసిన మందహాసంలో నుండి మహాతేజస్సుతో శ్రీగణేశుడు ఉద్భవించెను. (కామేశ్వర ముఖాలోక ... కల్పిత శ్రీగణేశ్వరా *) ఆనంద గణపతి. శివశక్తుల ఏకరూపం గణపతి.

అమ్మవారి అనుజ్ఞ తీసుకొని ఒక్కడే యుద్ధానికి వెడలెను. గణపతి పది ఆయుధాలు ధరించి జయవిఘ్నశిల యంత్రాన్ని భూమి పొరలలో నుండి పెకలించి అవలీలగా ఛేదించి నిర్మూలించెను. వెంటనే శక్తిసేనలన్నీ లేచి ద్విగుణీకృత ఉత్సాహంతో భండాసురుని సేనలను దునుమాడ సాగేయి.

గణపతిని ఎదుర్కొనుటకు విషంగుడు అపార గజాసుర సేనలను

---

** గణపతి ఓంకార రూపుడు. వేదస్వరూపుడు. వేదమంత్రాలు ఏడుకోట్లు. ఏడుకోట్ల మంత్రరూపుడు. మూర్తీభవించిన వేదం మహా గణపతి. ఆద్యంతములు గణపతియే. ప్రపంచమును నడిపే దేవతలు లక్ష్మీనారాయణులు. రతీ కందర్పులు, మహీ – వరాహము, శివపార్వతులు – ఇత్యాది పదిమంది దేవతలు ఆ గణపతిలోనే ఉన్నారు. మహాగణపతి ఉపాసనతో శ్రీవిద్య పరిపూర్ణం అగును. విఘ్నేశ్వరుడు – బాల – వీరి ఉపాసన పూర్ణ ఉపాసన.

Sri Maha Kameswari Seva Trust

పంపించెను. **గణపతి రోమకూపాల నుంచి ఏడుకోట్ల గజముఖులు ఉద్భవించి గజాసురుని, వాని సేననంతటిని తృటిలో సంహరించెను. కుమారుని విక్రమానికి అమ్మవారు చాల సంతసించిరి. దీనితో భండాసురుని సేనలు, సేనానాయకులు పూర్తిగా నశించిపోయెను. దుర్గుణాల రాశి భండాసురుడు. వానిని ఎదుర్కొన్నారు అమ్మవారు. భండాసురుడు వేసిన వివిధ రకముల ఆయుధములకు తగిన ప్రతి ఆయుధములను అమ్మవారు వేసి త్రిప్పికొట్టిరి. (భండాసురేంద్ర నిర్ముక్త శస్త్ర ప్రత్యస్త్ర వర్షిణీ)

భండాసురుడు వేసినవన్నీ శస్త్రములు. భౌతిక ఆయుధములు. అమ్మవారు వేసినవన్నీ అస్త్రములు. మంత్రములతో ప్రయోగించినవి. దివ్యములు. శ్రీమాత సర్వమంత్ర స్వరూపిణి కదా! చివరకు అమ్మవారు మహాపాతుపతాస్త్రాన్ని ప్రయోగించి భండాసురుని, వాని మూలసైన్యాన్ని అంతటినీ నిర్మూలించింది. ఇక భండాసురుడు ఒక్కడే మిగిలేడు. కామేశ్వరాస్త్రంతో వానిని, వాని శూన్యక పట్టణంతో సహా నాశనం చేసిరి. (మహాషోడశీ మంత్రమే కామేశ్వరాస్త్రం.) (ఈశ్వరుని మూడవ కంటితో దగ్ధమైన మన్మథుని చితాభస్మం (బూడిద)లో నుంచి పుట్టిన భండాసురుని ఈ విధంగా అమ్మవారు సమూలంగా నాశనం చేసేరు.) బ్రహ్మాది దేవతలు జయ జయ ధ్వానాలు చేస్తూ అమ్మవారిని స్తుతించేరు.

**సర్వం శ్రీమాతృ చరణారవిందార్పణమస్తు।**

Sri Mala Kameswari Seva Trust

## ***SRI MAHAKAMESWARI SEVA TRUST***

*(Chowdantivalasa village, Vizianagaram dist., A.P.)*
*(Registered in Oct 2015)*

*The Managing Trustee had constructed a building complex called "Sri Maha Kameswari Koluvu Mandapam" at the place where their ancestors installed 'Sri Kameswari Peetham' long ago and dedicated it for exclusive use of the 'Deity's Koluvu – a unique sacred ritual of their Kuladevata Sri Kameswari Devi'. The Trust shall carry out charitable activities like Annadana , Vastradana , Goseva , Printing of Puja vrata Kalpam books etc.  Its objectives include suiting the needs of Brahmin devotees of Sri Kameswari Devata in performing diety's koluvu at the Mandapam, the initial seat of 'Sri Kameswari Peetham', and to preserve this hereditary ancient tradition. The Trust shall make available free or at cost as decided by the Trust the Mandapam Complex to the devotees who desire to perform 'Sri Kameswari Devata Koluvu'. The Trust shall carry out many charitable activities subject to availability of qualified Purohit who is willing to stay in the village to take care of Mandapam and temple by performing rituals etc.*

Sri Maha Kameswari Seva Trust

*Trust shall further appeal to donors and sponsors to generously donate in growth of funds needed to meet expenses on Purohit, Pooja needs, charitable activities. The donations should be deposited to the Trust Account given below . Receipt for their donations should be collected from the Trust members mentioned in pg 2 .*

***Bank Current Account No. 018511100001547***
***(Customer Code: 49538667 )***
***IFSC Code : ANDB0000185 at***
***Andhra Bank, Akkayyapalem branch,***
***Visakhapatnam.***

The founding member is Late Sri Akundi Narayana Murty garu

Current Board of Trustees :

Sri. Akundi Ravi Shankar, Managing Trustee , 9650344064

Smt . Akundi Rama Deepthi , Secretary , 7036025678

Smt. Akundi Lalitha Padma Jyothi, Treasurer, 9900465313

Smt. Akundi Sakuntala, Trust Member , 9948094043

Sri. Amitabh Mutluru , Trust Member , 7760230982

Sri Akundi Bhaskara Rao, Trust Member, 9492451469

Sri. A.S. Prabhakar Rao , Trust Member, 7780654156

Sri Maha Kameswari Seva Trust

# ఇష్ట కామేశ్వరి



పద్మాసనసమారుఢా పద్మకోరకధారిణీ ।
శివధ్యానైకరసికా లింగరుద్రాక్షశోభితా ॥
శ్రీశైలారణ్యనిలయా సిద్ధిదా సిద్ధసేవితా ।
ఇష్టకామేశ్వరీ జ్ఞేయా సర్వాభీష్టఫలప్రదా ॥


Sri Maha Kameswari Seva Trust

